ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

హత్య కోణంలో దర్యాప్తు చేయాలి : భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), నవంబరు 14(ఆంధ్ర జ్యోతి): టీటీడీ పరకామణి కేసులో కీలక వ్యక్తి అయిన మాజీ టీటీడీ ఏవీఎస్‌ఓ సతీష్‌కుమార్ మరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హత్య కోణంలో దర్యాప్తు చేయాలని టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం వీడియో ప్రకటన విడుదల చేశారు. మృతదేహం రైల్వేట్రాక్‌పై కనిపించడంపట్ల అనుమానం వ్యక్తం చేశారు. గొడ్డలి పోటును గుండెపోటుగా మలిచిన వ్యక్తులు ఏమైనా చెయ్యగలరని అన్నారు. మిగతా సాక్షులుకూడా భయభ్రాంతులకు గురౌతున్నారని, వారందిరికీ పోలీసు భద్రత కల్పించాలని కోరారు.

హత్య అయ్యుండచ్చు: హరిప్రసాద్

తిరుపతి అర్బన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పరకామణి కేసులో కీలక సమాచారాన్ని సీఐడీకి అందించిన అధికారి మృతి యాదృచ్ఛికం కాదని జనసేన ఉమడి జిల్లా అధ్యక్షుడు పి.హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'విచారణాధికారులకు ఇప్పటికే ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరోసారి స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు రావలసివుండగా ఈ ఘటన జరిగింది. హత్య అయ్యుండే అవకాశాలు కనిపిస్తున్నాయి' అన్నారు. ఈ కేసులో మరొక రవికుమార్ ప్రాణాలకు కూడా ప్రమాదం ఉందని హెచ్చరించారు. అతనిని పోలీసులు కస్టడీలో సురక్షితంగా ఉంచాలన్నారు.

సాక్ష్యాలను తారుమారు చేసేందుకే..: రవినాయుడు

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పరకామణి కేసులో సాక్ష్యాలను తారుమారు చేసేందుకే మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ హత్య జరిగిందని, ఇది వైసీపీ పనేనని శాప్ ఛైర్మన్ రవినాయుడు శుక్రవారం అన్నారు. బాబాయి గొడ్డలిపోటు రహస్యాలు తెలిసిన ఒక్కొక్కరి కథ ఎలా ముగిసిందో పరకామణి కేసులో కూడా అదే చేస్తున్నారన్నారు. వంద శాతం నేరాన్ని జీరో సాక్ష్యం లేకుండా చేయడం వైసీపీ డీఎన్‌ఏలో ఉందన్నారు. వాస్తవాలను సమాధి చేసేందుకు వైసీపీ నేతలు ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు.

రవికుమార్‌కు ప్రాణహాని వుంది: కిరణ్‌రాయల్

తిరుపతి అర్బన్, నవంబరు 14(ఆంధ్ర జ్యోతి): పరకామణి నిందితుడు రవికుమార్‌కు ప్రాణహాని ఉందని తిరుపతి జనసేన సీనియర్ నేత కిరణ్‌రాయల్ ఆరోపించారు. వెంటనే అతనిని పోలీస్ కస్టడీకి తీసుకోవాలని కోరారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్య, హత్యా అనేది తెలియాల్సివుందన్నారు. పరకామణి కేసులో వీరిద్దరే కీలకమన్నారు. రవికుమార్‌ను 2తేదీ వరకు పోలీసు అదుపులో ఉంచితే విసయాలన్నీ బయటపడుతాయన్నారు.

నా పేరు చెప్పమని బెదిరించడంతో ఆత్మహత్య: భూమన

తిరుపతి(జీవకోన), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విచారణలో భయపెట్టి, బెదిరించిన కారణంగానే పరకామణి కేసులో ఫిర్యాదుదారుడైన సతీష్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని టీటీడీ మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ, సతీష్‌కుమార్‌చేత బలవంతంగా తన పేరును చెప్పించాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు. ప్రభుత్వ తప్పులు ఎత్తిచూపుతున్న కారణంగానే ఈ కేసులో తనను ఇరికించాలని కుట్ర చేస్తున్నారని భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. ఈఘటనంపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.



సతీష్‌కుమార్ మృతదేహం

చంపేశారా?

- 'పరకామణి' కేసులో సీఐడీ విచారణకు వస్తున్న మాజీ ఏవీఎస్వో అనుమానాస్పద మృతి
- గాయాలను బట్టి హత్యగా అనుమానిస్తున్న పోలీసులు
- ఈ కేసులో ఫిర్యాదు చేసింది.. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నదీ సతీష్‌కుమారే

పరకామణిలో చోరీని పసిగట్టి ఫిర్యాదు చేసిన పోలీసు అధికారి సతీష్‌కుమార్ అనుమానాస్పద మృతి తీవ్ర సంచలనంగా మారింది. తిరుపతిలో సీఐడీ విచారణకు వచ్చే క్రమంలో తాడిపత్రి సమీపంలో రైలుపట్టాల పక్కన ఆయన మృతదేహం పడుంది. ఆయన మృతదేహం మీద ఉన్న గాయాలను బట్టి హత్య కావచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో కేసు విచారణకు హాజరవుతున్న వారిలోనూ భయాందోళనలు పెరుగుతున్నాయి. పరకామణి కేసులో రాజీచేసిన తీరును హైకోర్టు తప్పుపట్టిన నేపథ్యంలో మొదలైన సీఐడీ విచారణలో ఏ నిజాలు బయటపడతాయో అనే ఆందోళనతోనే సతీష్‌కుమార్‌ను అంతమొందిచారా అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ మరణం రాజకీయ వివాదంగా మారుతోంది. హత్య అని కొందరూ, అనుమానమని మరికొందరూ, తమపై కుట్ర అని ఇంకొందరూ భిన్న వాదనలతో మీడియా ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఒకసారి సతీష్‌కుమార్‌ను సీఐడీ విచారించింది. మరోమారు విచారణకు ఆయన హాజరవుతున్న సమయంలో ఈ సంఘటన జరగడం అనుమానాలకు బలం ఇస్తోంది. ఈ వార్త తెలియగానే సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ ఆగమేఘాలపై సంఘటనస్థలికి ప్రయాణమయ్యారు.

సౌమ్యుడు సతీష్‌కుమార్

- టీటీడీలో ఏడేళ్లకుపైగా విధులు
- గుర్తు చేసుకుంటున్న ఉద్యోగులు



తిరుమల, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): విజిలెన్స్ అధికారిగా చురుగ్గా సుదీర్ఘకాలం సేవలందించిన సతీష్‌కుమార్ మృతి టీటీడీ ఉద్యోగులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారిలా కాకుండా టీటీడీ ఉద్యోగిలానే ఆయన వ్యవహరించేవారని గుర్తు చేసుకుంటున్నారు. తన సెక్టార్ కాకపోయినప్పటికీ ఎక్కడ సమస్య ఎదురైనా సతీష్‌కుమార్ ఇట్టే వాలిపోయి సేవలందించేవారని అంటున్నారు. విధుల్లో ఆయన భక్తులతో ఎంతో సౌమ్యంగా వ్యవహరించేవారు. శ్రీవారి పరకామణి లెక్కింపు చోరీ కేసులో ఈయన ఫిర్యాదుదారునిగా ఉండడంతో తీవ్రమైన చర్చ జరుగుతోంది.



భార్య మమత, కుమారుడు తారా సతీష్, కుమార్తె లోహితాశ్వాతో సతీష్‌కుమార్ సెల్ఫీ (ఫైల్ ఫొటో)



ఘాట్‌రోడ్డులో తమను అనుమతించాలని నిరసన వ్యక్తం చేస్తున్న ద్విచక్రవాహనదారులకు నమస్కరించి వెనక్కి వెళ్లిపోవాలని కోరుతున్న ఏవీఎస్వో సతీష్ (ఫైల్ ఫొటో)

CTBTA DATE 15-11-2025

TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES

CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్ 130/-	డ్రెస్డ్ స్కిన్‌తో 234/-
రిటైల్ లైవ్ బర్డ్ 155/-	స్కిన్‌లెస్ 260/-

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది

విజిలెన్స్‌లో ఏడేళ్లు

కర్నూలు జిల్లాలోని పత్తికొండకు చెందిన వై సతీష్‌కుమార్ రిజర్వ్ ఎస్ఐగా విధుల్లో చేరారు. 2017 జూలై 27న టీటీడీ విజిలెన్స్ విభాగానికి విజిలెన్స్ ఇన్స్పెక్టర్‌గా వచ్చారు. తొలుత శ్రీవారి ఆలయం, తర్వాత వైకుంఠం క్యూకాంప్లెక్స్ వీఐగా 2022 ఆగస్టు 1వరకు విధులు నిర్వహించారు. ఆ తర్వాత మాతృసంస్థకు బదిలీ అయ్యారు. సీఐగా పదోన్నతి లభించింది. దీంతో నెల వ్యవధిలోనే 2022 సెప్టెంబరు 27న తిరిగి శ్రీవారి ఆలయంలో హుండీ లెక్కింపు పరకామణి ఏవీఎస్వో (అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్)గా నియమితులయ్యారు. 2023లో పరకామణి దొంగతనం కేసు జరిగే వరకు అక్కడే ఏవీఎస్వోగా ఉన్నారు. ఆ తర్వాత సెక్టారు3, లగేజీ ఏవీఎస్వోగా విధులు చేపట్టారు. అదే ఏడాది చివరిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఏవీఎస్వోగా బాధ్యతలు చేపట్టి ఈ ఏడాది జూన్ 4వరకు పనిచేశారు. మొత్తంగా పలు సెక్టార్లలో ఏడేళ్ల ఆరునెలల పాటు విధులు నిర్వహించారు.

తిరుమలలో శ్రీచరణి



శ్రీవారి దర్శనార్థం మహిళా క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం రాత్రి కాలినడకన తిరుమల చేరుకున్నారు. వరాహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించారు. శనివారం ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

మినీ మాల్స్‌గా రేషన్ షాపులు

- త్వరలో తిరుపతిలో 15 ఏర్పాటుకు చర్యలు

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరఫరాలో ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది. రేషన్ షాపులను మినీ మాల్స్‌గా మార్చనుంది. దీనికిగాను తిరుపతి నగరంలో 10.. తిరుపతి రూరల్‌లో మరో ఐదు రేషన్ దుకాణాలను ఎంపిక చేసింది. దీంతో ఇక్కడ వున్న రేషన్ షాపులను మినీ మాల్స్‌గా మార్చడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తిరుపతిలోని గిరిపురం(షాపు నెంబరు 9), వరదరాజనగర్ (15), తారకరామానగర్(17), పెద్దకాపులేఅవుట్(33), పోస్టల్ కాలనీ(49), ఎస్టీవీనగర్(52), ఎస్వీఐ కాలనీ(55), బైరాగిపట్టెడ(58), బీటీఆర్ కాలనీ(88), జయశంకర్ కాలనీ(90)లోని రేషన్ దుకాణాలను మినీమాల్స్‌గా మార్చేందుకు ఎంపిక చేశారు. ఇక తిరుపతి రూరల్‌లో అవిలాల(7), ఎన్టీఆర్ కాలనీ(35), ధనలక్ష్మినగర్(44), యోగిమల్లవరం(47), కొత్త చెర్లోపల్లి(42) దుకాణాలు ఎంపికయ్యాయి. మినీ మాల్స్‌గా మార్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ గిరిజన కార్పొరేషన్‌కు సంబంధించి సోపులు, టీ, కాఫీ పొడి, సీకాయ పొడులు, తేనె, ఊదివత్తులు, పసుపు, కుంకుమ, కుంకుడు కాయలు, పండ్లు, ఆకుకూరలు, ఉసిరి కాయలు, వట్టి వేర్లు, దంపుడు బియ్యం, సహజ సిద్ధంగా దొరికే వివిధ రకాల వస్తువులు, నూనె, తాటి బెల్లం తదితర ఉత్పత్తులను విక్రయించనున్నారు.



ఆనందరెడ్డి మళ్లీ సస్పెన్షన్

- అవినీతి ఆరోపణలతో రేణిగుంట ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌పై చర్యలు

రేణిగుంట నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఆనందరెడ్డి మళ్లీ సస్పెండయ్యారు. ఈయనపై అవినీతి ఆరోపణలు రావడంతో స్టాంపుల, రిజిస్ట్రేషన్ శాఖ విచారణకు ఆదేశించింది. గత నెల అనంతపురం, నెల్లూరు జిల్లాల డీఐజీలు రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత జాబితా భూములు రిజిస్ట్రేషన్ చేయడాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఆయన్ను సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఉంచడం గమనార్హం. ఇప్పటికే పలుమార్లు ఆయన సస్పెండయ్యారు.

- 2005లో ఆళ్లగడ్డలో సబ్ రిజిస్ట్రార్‌గా ఆనందరెడ్డి మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 2007లో తిరుపతి రూరల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ చేరిన మూడు నెలలకే సస్పెండయ్యారు. దీనికి కారణం.. ఆళ్లగడ్డలో ప్రభుత్వ.. నిషేధిత భూములు రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలపై విచారించగా వాస్తవమని తేలడమే.
- తిరిగి 2009లో తిరుపతి అర్బన్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని ఫిర్యాదులు అందాయి. విచారణ చేపట్టిన అప్పటి ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.
- 2010లో తిరుపతి అర్బన్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రెండు నెలల్లోపే వెస్ట్ చర్చికి సంబంధించిన స్థలాన్ని ఇద్దరికీ ఒకే రోజు.. ఒకే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ చలానాకు పన్నులు చెల్లించకపోవడంతో 2012లో డిస్మిషల్ ఫ్రం సర్వీస్ అయ్యారు.
- మళ్లీ 2015లో తిరుపతి అర్బన్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈయన హయాంలో ఏసీబీ తనిఖీలు చేయగా లెక్కలో లేని సొమ్మును సీజ్ చేశారు. దీనిపై 2016లో ఆనంద్‌రెడ్డిని డిస్మిషల్ ఫ్రం సర్వీస్ చేశారు.
- తిరిగి 2020లో వైసీపీ నాయకుల అండదండలతో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2022లో వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్లు చేయడం, రిజిస్ట్రేషన్ వేల్యూషన్ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నిబంధనలకు అతిక్రమించి రేణిగుంట మండలంలోని అనుగుంట ప్రాంతంలో 5 రెట్లు పెంచేశారు. వీటిపై అప్పట్లో ప్రభుత్వం సస్పెండ్ చేసింది.
- తిరిగి 2022 డిసెంబరులో ఆడిట్ సబ్ రిజిస్ట్రార్‌గా పోస్టింగ్ తెచ్చుకొని సెలవుపై వెళ్లారని విమర్శలున్నాయి.
- 2025 మార్చి 14న రేణిగుంట ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మళ్లీ అవినీతి ఆరోపణలు రావడం, ప్రభుత్వ విచారణలో వాస్తవమని తేలడంతో మరోసారి సస్పెండయ్యారు.





తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో శుక్రవారం రాత్రి కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. వివిధ పూజా కార్యక్రమాల తర్వాత ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి ఆవిర్భావం నృత్యరూపకం ప్రదర్శించారు. తర్వాత భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీనీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి, జేఈవో వి.వీరబ్రహ్మం దంపతులు, ఆగమ సలహాదారు కృష్ణశేషాచల దీక్షితులు, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు, హెచ్‌డీపీ కార్యదర్శి శ్రీరాం రఘునాథ్, భక్తులు పాల్గొన్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తిరుపతిలో కార్తీక మహాదీపోత్సవం



బహిరంగ ప్రకటన

ICICI Bank

సమోద్దిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్ర రోడ్, వడోదర-390 007
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం & ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ నుండి బంగారు ఆభరణాలపై పొందిన రుణం నిమిత్తం బకాయి మొత్తాలను చెల్లించమని కోరుతూ దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీస్ జారీ చేయబడినది. బకాయిలు చెల్లించుటలో విఫలమైన కారణంగా, తనఖా పెట్టబడిన బంగారు ఆభరణాల వేలం నిర్వహించబడుతుంది. ఒక వేళ రుణగ్రహీత మరణించినచో, వారి సంబంధిత న్యాయవారసులకు అన్ని నియమనిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం	రుణగ్రహీత పేరు	వేలం శాఖ చిరునామా	వేలం తేది
028005009005	మైలపల్లి శ్రీను	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, డి.నం.1232/3, సుభాష్ రోడ్, సూర్యారావుపేట్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001	26-నవంబర్-2025
630905039908	ఉస్మాన్ మహమ్మద్	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, డి.నం.13-7-939/జి/ఏ4, గ్రౌండ్ ఫ్లోర్, తిరుమల బై పాస్ రోడ్, టిఎమ్ఆర్ కళ్యాణమండపం దగ్గర, కోర్లగుంట ఏరియా, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501.	
630905039939	షేక్ శంషాద్ బేగం		
630905039947	జి ఉమామహేశ్వరి		

టేబుల్‌లో పైన తెలిపిన తేదీలలో మరియు చిరునామాలలో వేలం నిర్వహించబడుతుంది. సమయం: మ.3.00 గం.-సా.6.00 గం. పై వేలం పూర్తి కానిచో ముందస్తు నోటీసు లేకుండా సదరు వేలం బ్యాంక్ ద్వారా తిరిగి నిర్వహించబడుతుందని గమనించగలరు. ఆసక్తి కలిగిన పార్టీలు వేలం సవివరమైన నియమనిబంధనల కొరకు పైన తెలిపిన బ్రాంచ్‌లు దర్శించగలరు.

తేది: 15-11-2025
ప్రదేశం : తిరుపతి, కాకినాడ

సం/- అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

చంద్రగిరి

ఘనంగా బాలల దినోత్సవం



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



పోలిశెట్టివారిపల్లెలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

పాకాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మొగరాల జడ్పీ హైస్కూల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విద్యార్థులకు చాక్లెట్లు, విద్యాసామగ్రి పంచిపెట్టారు. దామలచెరువు పోలిశెట్టివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో దామలచెరువు మ్యాంగో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పిల్లలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మొగరాల జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం సుమలత, ఉపాధ్యాయులు వి.వెంకటసిద్ధులు, ఆదికేశవులు నాయుడు, విమల విక్టోరియా, బాబునాయుడు, ప్రబోధిని, నీరజ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిబాషా, ప్రతినిధులు నాగూర్‌బాషా, జి.రామయ్య, నాగూర్, హెచ్‌ఎం కుమారి, ఉపాధ్యాయులు సుధాకర్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

● తిరుపతి(వైద్యం): మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేతలతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచిపెట్టారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, తమటం వెంకటనరసింహులు, సుప్రజా, శివశంకర్ పాల్గొన్నారు.

● తిరుపతి రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నలందనగర్‌లోని శ్రీసాయిసుధా ఇంగ్లిష మీడియం స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.సుధారాణి మాట్లాడుతూ క్రమశిక్షణను అలవర్చుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వివిధ పోటీలలో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, టీచర్లు పాల్గొన్నారు.



పాకాల: మొగరాల జడ్పీ హైస్కూల్‌లో..



తిరుపతి రూరల్ : బహుమతి అందిస్తున్న డాక్టర్ సుధారాణి

టీడీపీలో కష్టపడిన వారికి సముచిత స్థానం



ప్రమాణ స్వీకారం చేస్తున్న టీడీపీ కమిటీలు

తిరుచానూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం రఘునాథ్ రిసార్ట్స్‌లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలకులు భూకబ్జాలు, దౌర్జన్యాలతో నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అతని తమ్ముడు రఘునాథరెడ్డి అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కార్యకర్తలే తన బలమని, వారికోసం ఎంతవరకైనా వెళతానని అన్నారు. పల్లినేని సుబ్రహ్మణ్యం అకాల మరణం బాధాకరమన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని, సీఎం చంద్రబాబు సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా సాగుతోందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన టీడీపీ నాయకుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ మహోత్సవం



చంద్రగిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐతేపల్లె వద్ద వెలసిన సుందరగిరి అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఉదయం 5 గంటలకు గణపతిపూజ, 7 గంటలకు పాలాభిషేకం, 8.30 గంటలకు 25 కలశ అభిషేకం, 10 గంటలకు పంచామృతాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నైవేద్యం, తీర్థ ప్రసాద కార్యక్రమం జరిగాయి. సాయంత్రం 5 గంటలకు దీప హారతి, 5.30 గంటలకు పుష్పాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కేరళా తాంత్రికులచే పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ లెక్కల పురుషోత్తమనాయుడు, అర్చకులు త్రివిక్రమ్, గురుస్వాములు వేణుగోపాల్‌నాయుడు, చంద్రస్వామి, మోహన్‌స్వామి పాల్గొన్నారు.

డయాబెటిస్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌వో ప్రమీల

తిరుపతి రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామ సచివాలయంలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ఆధ్వర్యంలో శుక్రవారం డయాబెటిస్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీల మాట్లాడుతూ.. మారిన మానవుడి జీవనశైలి, ఒత్తిడి వంటి కారణాల వల్ల 25-30 ఏళ్ల వయస్సులోనే డయాబెటిస్ వస్తోందని, వ్యాయామం, యోగా, నడక వంటి పద్ధతులను ఆచరించడం వల్ల నియంత్రించవచ్చని తెలిపారు. సర్పంచ్ ఎం.లక్ష్మీశివ, ఎంపీటీసీ జయకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా ముత్యాలమ్మ ఆలయ సంప్రోక్షణ



తిరుపతిరూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారి సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ముత్యాలమ్మ, మూలస్థాన ఎల్లమ్మ, గంగమ్మ తల్లి ఉత్సవమూర్తులకు పుష్పాలతో అలంకారం చేసి వేదపండితుల నేతృత్వంలో పూజలు నిర్వహించారు. ఆలయ కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించిన 40రోజులు పూర్తికావడంతో సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునికృష్ణారెడ్డి, అవిలాల దిలీప్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయానికి హుండీ గుడ్డల వితరణ



తిరుచానూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి శుక్రవారం రాత్రి 25 హుండీ గుడ్డలను దాత పొన్నాల సుధాకర్ తదితరులు ఆలయాధికారులకు అందజేశారు. డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, అర్చకులు బాబుస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి పాల్గొన్నారు.

శబరిమలకు తొలి బస్సు ప్రారంభం



తిరుపతి(ఆర్టీసీ), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): శబరిమల అయ్యప్పస్వామి ఆలయానికి తిరుపతి జిల్లా నుంచి ఆర్టీసీ తరపున తొలి బస్సు శుక్రవారం బయలుదేరింది. 40మంది భక్తులు అడ్వాన్సు బుకింగ్ చేసుకున్నారు. ఎనిమిది రోజుల టూర్‌లో భాగంగా సాయంత్రం తిరుపతి డిపో గ్యారేజీ ఆవరణంలో డిపో మేనేజర్ సురేంద్రకుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వేణు, ఏపీ పీడీటీ కార్మిక పరిషత్ నేత ఈఎం రెడ్డెప్పనాయుడు, జిల్లా కార్యదర్శి గార్లపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సందర్శకుల గది ప్రారంభం



గదిని ప్రారంభిస్తున్న సబ్ రిజిస్ట్రార్ రహమతుల్లా

పాకాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో అమరరాజా, రాజన్న ఫౌండేషన్ సౌజన్యంతో సందర్శకులు వేచియుండు గదిని నిర్మించారు. శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ రహమతుల్లా దాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే సందర్శకుల అవస్థలను గమనించిన రాజన్న ఫౌండేషన్ ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడు గదిని నిర్మించి ఇచ్చారన్నారు. గల్లా రామచంద్రనాయుడు, ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పాకాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాకాల, దామలచెరువులో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. పాకాలలో ఎస్వీఎస్ పాఠశాల హెచ్‌ఎం రోహిణి, విద్యార్థులు గ్రంథాలయాన్ని సందర్శించి ఉత్సవాలలో పాల్గొన్నారు. గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. దామలచెరువులో వారోత్సవాలను విశ్రాంత గ్రంథాలయ అధికారి డి.జనార్దన్, ఉపాధ్యాయులు పత్తిపాటి రమేష్‌నాయుడు, ముఖ్య అతిథులుగా పాల్గొని వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జ్ మురళీబాబు పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుకింగ్‌కు కష్టాలు

భాకరాపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వికలత్వ సరిఫికెట్ల కోసం సదరం స్లాట్‌ను బుక్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. చిన్నగొట్టిగల్లు మండలంలో ఈ-సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేయడం లేదు. మండల పరిషత్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ఏర్పాటు చేశారు. అయితే ఉదయం నుంచి సర్వర్లు పనిచేయకపోవడంతో వికలాంగులు కార్యాలయంలో పడిగాపులు కాశారు. ప్రభుత్వం కేవలం 14, 15 తేదీలు మాత్రమే అనుమతించింది. సర్వర్లు పనిచేయకపోవడంతో శుక్రవారం కేవలం ఆరుగురికి మాత్రమే స్లాట్ బుక్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. ఇక శనివారం అయినా సర్వర్లు పనిచేస్తాయో లేదోనని వికలాంగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గడువు పొడిగించాలని, సర్వర్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా అహల్యాబాయి జయంతి



బహుమతి అందిస్తున్న రెడ్డెప్పరెడ్డి, కేవీ చలపతి

తిరుపతిరూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తుమ్మలగుంటలోని జెడ్పీ హైస్కూల్‌లో మంజుల కళానిధి సంస్థ ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ మహారాణి 300వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం.రెడ్డెప్పరెడ్డి, డాక్టర్ కేవీ చలపతి మాట్లాడుతూ విద్యావ్యాప్తికి అహల్యాబాయి ఎంతో కృషి చేశారని వివరించారు. విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభచాటిన వారికి బహుమతులిచ్చారు.హెచ్‌ఎం భారతి, మంజుల, కళానిధి సంస్థ ఛైర్మన్ జయరామయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు



తిరుపతి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన మంగళం బీటీపురానికి చెందిన రామంజేరి మహేశ్వరి శుక్రవారం తిరుపతి రూరల్‌లోని రఘునాథ్ రిసార్ట్స్‌లో ఎమ్మెల్యే పులివర్తి నానిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, ఆయన సతీమణి సుధారెడ్డి, మండలాధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఈశ్వర్‌రెడ్డిలను కలసి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఆటోడ్రైవర్‌పై దాడి బాధాకరం

తిరుపతి(ఎమ్మార్‌పల్లె), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మంగళం బీటీఆర్ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ మధుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ మధు తల్లికి మంగళవారం రాత్రి స్విమ్స్‌లో డయాలసిస్ చేయిస్తుండగా డబ్బు తక్కువైందన్నారు. స్నేహితుడికి ఫోన్ చేసి, డబ్బు తెప్పించుకుంటుండగా ఏఎస్ఐ, ముగ్గురు పోలీసులు వచ్చి దాడి చేశారని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఎం నగర కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, మాధవ్, బుజ్జి, నరేంద్ర, రాజు పాల్గొన్నారు.

బాబాయ్ గుండెపోటు గుర్తుకొస్తోంది: ఆర్సీ

తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి): పరకామణి విచారణకు వస్తున్న మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ మృతివెనుక వైసీపీ హస్తముందని డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. సతీష్ మృతిచెందిన క్షణాల్లోనే తిరుపతి వైసీపీ నాయకులు అత్యుత్సాహంప్రదర్శించడం చూస్తే బాబాయ్ గుండె పోటు నుంచి గొడ్డలిపోటుకు ఘటన గుర్తుకు వస్తోందన్నారు.

'వాళ్లను అరెస్టుచేసి విచారించాలి'

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పరకామణి చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్లు సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్లను, ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డిని అరెస్టు చేసి విచారిస్తే మిగిలిన సాక్షుల మరణాలు తప్పుతాయని యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మాజీ ఏవీఎస్వో సతీష్‌కుమార్ మృతి అనుమానాలకు తావిస్తోందన్నారు. గతంలో వివేకా, పరిటాల రవి హత్యకేసుల్లోనూ ముఖ్యమైన సాక్షులను చంపేశారని గుర్తుచేశారు.

టీడీపీ గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం



పరంధామయ్య | శ్యాంబాబు | ధనరాయల్

తిరుపతిరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలోని టీడీపీ గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నిర్వహించారు. వేదాంతపురం గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చెరుకుల పరంధామయ్య, తోట చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.శ్యాంబాబు, కోశాధికారిగా పి.జయచంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కె.రవిరెడ్డి, కె.ప్రదీప్‌రెడ్డి, సి.వెంకటేష్, కార్యదర్శులుగా రఘురామిరెడ్డి, కుమారస్వామి, సాయికుమార్‌తోపాటు తెలుగు యువత, మహిళ, రైతు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఐటీడీపీ కమిటీల ప్రతినిధులుగా పలువురు ప్రమాణస్వీకారం చేశారు. వీరిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి అభినందించారు.

గాంధీపురం అధ్యక్షుడిగా ధనరాయల్ : గాంధీపురం గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ధనరాయల్, కలకడ కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తి మునికృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలిగా ప్రియదర్శిని తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

గ్రేటర్‌లో చిగురువాడ విలీనానికి తిరస్కరణ

తిరుపతిరూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ సచివాలయంలో సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గ్రేటర్ తిరుపతిలో గ్రామ పంచాయతీ విలీన తీర్మానాన్ని ఏకగ్రీవంగా తిరస్కరించారు. తీర్మాన పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి ఎం.లక్ష్మీదేవికి అందజేశారు. వార్డుసభ్యులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో బీజేపీ సంబరాలు



చంద్రగిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో చంద్రగిరి పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటముని మాట్లాడుతూ ప్రధాని మోదీ అభివృద్ధి ఫలాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంతో బిహార్ ప్రజలు ఎన్డీఏ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాకిమాను మునిరాజా, నాయకులు సుబ్రమణ్యంయాదవ్, జమ్ముల లక్ష్మమ్మ, సునీల్‌కుమార్‌యాదవ్, శశికుమార్, ఇందుశేఖర్, సంగీతం దొరస్వామి, పుష్పలత, చంద్రకళ పాల్గొన్నారు.

ప్రేమ పెళ్లి చేసుకున్నారని దాడి

చంద్రగిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రేమ పెళ్లి చేసుకున్నాడని బీరు బాటిల్, కత్తితో దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. తిరుపతికి చెందిన చందనశ్రీ, చంద్రగిరికి చెందిన జయప్రకాష్‌ఆచారిని గత నెల 5వ తేదీన ప్రేమ వివాహం చేసుకుంది. కులాలు వేరు కావడంతో చందనశ్రీ కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. చందనశ్రీ తమ్ముడు హేమసాయి శుక్రవారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి చంద్రగిరి జమండ్లవీధిలోని జయప్రకాష్‌ఆచారి ఇంటి వద్దకు వచ్చాడు. ఆ సమయంలో జయప్రకాష్‌ఆచారి లేకపోవడంతో అతని తమ్ముడు భగత్‌పై బీరు బాటిల్‌తో దాడి చేశారు. కత్తితో పొడవడానికి ప్రయత్నించగా చేతికి రక్త గాయమైంది. భగత్ కేకలు వేయడంతో హేమసాయి, స్నేహితులు అక్కడి నుంచి పరారయ్యారు. చందనశ్రీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



తిరుపతిరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): తిరుపతిరూరల్ మండలం చిగురువాడ పంచాయతీ దిగువపల్లెలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. మాలధారణ స్వాములు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముగిసిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు



క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న రవినాయుడు

చంద్రగిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుపతి నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ముగిశాయి. శ్రీనివాసమంగాపురంలోని నారాయణ ఉన్నత బాలుర పాఠశాలలో జరిగిన ముగింపు వేడుకకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం అన్నారు. నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 17 కళాశాలల నుంచి వెయ్యి మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ముగింపు వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్స్ వేణుగోపాల్, చక్రవర్తి, సురేష్, స్కూల్ ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైఫల్యాలను స్వీకరించినప్పుడే విజయాలు



మాట్లాడుతున్న సుకృతానందస్వామిజీ

రామచంద్రాపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వైఫల్యాలను స్వీకరించే ధైర్యం ఉంటేనే విజయాలు సొంతమవుతాయని తిరుపతి రామకృష్ణ ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద స్వామీజీ అన్నారు. వెంకటరామాపురంలోని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ డే నిర్వహించారు. ఎస్ఐ భక్తవత్సలం మాట్లాడుతూ ఫార్మసీ రంగం భవిష్యత్తులో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ నిరంజన్‌బాబు, కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్‌కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి చేయి విరిగినా పట్టించుకోలేదు

● స్కూల్ యాజమాన్యంపై తల్లిదండ్రుల ఫిర్యాదు



చేయి విరిగిన మహానాయక్

చంద్రగిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఓ విద్యార్థి కిందపడి చేయి విరిగినా స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదంటూ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన శుక్రవారం చంద్రగిరిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన ఈశ్వర్‌నాయక్, ధనలక్ష్మిభాయ్ దంపతుల కుమారుడు మహానాయక్(04) చంద్రగిరిలోని ఒక ప్రైవేటు స్కూల్లో చదువుతున్నాడు. బుధవారం మహానాయక్ కిందపడటంతో చేయి విరిగింది. ఈ విషయాన్ని స్కూల్ యాజమాన్యం ఆలస్యంగా తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులపై ఉండే శ్రద్ధ పిల్లలపై పెట్టరా అంటూ మండిపడ్డారు. దీంతో ధనలక్ష్మిభాయ్‌పై స్కూల్ టీచర్లు తిరగబడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ధనలక్ష్మిభాయ్ కోరారు.

అత్తారింటికి నిప్పుపెట్టిన అల్లుడి అరెస్టు

కోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భార్యపై కోపంతో అత్తారింటిపై పెట్రోలు పోసి తగలబెట్టిన అల్లుడిని పోలీసులు అరెస్టు చేశారు. చిల్లకూరు మండలం వలిపేడుకు చెందిన ఏడుకొండలుకు కోట మండలం కొత్తపాళెంకు చెందిన శిరీషాతో వివాహమైంది. ఏడాది నుంచి ఏడుకొండలు తన భార్య శిరీషను వేధిస్తుండటంతో ఆమె పుట్టినిల్లు అయిన కొత్తపాళెం గ్రామానికి వెళ్లిపోయింది. దీంతో ఏడుకొండలు కొత్తపాళెం గ్రామానికి వెళ్లి అత్తారింటిపై పెట్రోలు తగలబెట్టి పరారయ్యాడు. శుక్రవారం అతనిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

నేడు గ్రంథాల ఆవిష్కరణ

తిరుపతి(ఎమ్మార్‌పల్లె), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాహితీవేత్త, బహుభాషావేత్త, గ్రంథకర్త డాక్టర్ గాలి గుణశేఖర్ రచించిన మూడు గ్రంథాలను స్థానిక బైరాగిపట్టిడలోని గంధమనేని శివయ్య భవన్‌లో శనివారం ఆవిష్కరించనున్నట్లు సూర్యచంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఏనుగు అంకమనాయుడు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రంథావిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొంటారని తెలిపారు.

కుస్తీ పోటీల్లో సత్తా



ట్రోఫీతో క్రీడాకారులు, ప్రిన్సిపాల్ భువనేశ్వరి

తిరుపతి(క్రీడలు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఈనెల 3నుంచి 6వ తేదీ వరకు జరిగిన 69వ ఎస్జీఎఫ్ అంతర్ జిల్లాల కుస్తీ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. అండర్ 17 బాలికల విభాగంలో డి.హేమనిధి, వై.స్వాతిలక్ష్మి, ఎస్.పూజిత బంగారు, ఎం.హర్షితవర్షిణి బ్రాంజ్ మెడల్ అందుకున్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన సాయిసుమతిని అభినందించారు.

మధుమేహ పరీక్షా శిబిరానికి స్పందన



తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్టర్ నారాయణాద్రి, వినాయకసాగర్ వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వినాయకసాగర్ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత మధుమేహ పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎండోక్రైనాలజిస్టు కన్సల్టెంట్ డాక్టర్ లిఖితారెడ్డి మాట్లాడుతూ మధుమేహం దరిచేరకుండా ఉండాలంటే సరైన ఆహారం, జీవన శైలిలో మార్పులు అవసరమన్నారు. ఆస్టర్ నారాయణాద్రి సీవోవో శ్రీధర్‌ముని మాట్లాడుతూ ఆస్టర్‌నారాయణాద్రి ఆస్పత్రిలో మధుమేహం, హర్మోన్ అసమతుల్యత, థైరాయిడ్, అడ్రినల్, పిత్తగ్రంథి సంబంధిత వ్యాధులకు ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వైద్య శిబిరంలో 250మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్, వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ సభ్యులు సుబ్రహ్మణ్యంరాజు, చంద్ర, శాంతి నాడర్, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గోమాతకు సీమంతం



గోమాతకు సీమంతం చేస్తున్న మొరంశెట్టి రాములు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో గోమాతకు సీమంతం చేశారు. అఖిల భారత బ్రాహ్మణ, వైశ్య సత్రం గోనివాస్‌లో టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు మొరంశెట్టి రాములు, వేద పండితులు శ్రీరామ ప్రియ, శ్రీరామ ప్రియ తల్లి లక్ష్మమ్మ గోమాతకు సీమంతం నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. శరవణ భవన్ హోటల్ అధినేత మురుగన్, మహిళలు పాల్గొన్నారు.

మధుమేహంపై ఆస్పత్రుల్లో అవగాహన

తిరుపతి(వైద్యం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పలు ఆస్పత్రుల్లో శుక్రవారం మధుమేహంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రుయాస్పత్రిలో సూపరింటెండెంట్ రాధ, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ప్రమీలాదేవి, స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీకుమార్ ఆధ్వర్యంలో రోగులకు, వారి సహాయకులకు అవగాహన కల్పించారు. మధుమేహం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED

Wanted experienced Physics Teacher for 9th & 10th Class. Timings 6 a.m. to 8 a.m. Salary 9000/-. Cont. : Mangalam, Trupati. Cell : 9398081895

AJT - 082607

MISSING

Missing ID Card HDFC Bank Sree Credit Associate M Venugopal Reddy S/o Prabhakar Reddy ID Card No. 240218046000246 ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు తెలపగలరు 97055 20009, ప్రభాకర్ – 93935 05333.

AJT - 1822

CHANGE OF NAME

I, GUNDLURU MUHAMMED SAYEED HUSSAIN, S/o SHAIK GUNDLURU SADIQ, residing at Door No: 6-237, Devalam Street, Madanapalle Town & Mandal, Annamayya District, Andhra Pradesh, have changed my name to SHAIK GUNDLURU MOHAMMED SAYEED HUSSAIN. Henceforth, for all purposes, my father's name should be read as SHAIK GUNDLURU SADIQ (earlier wrongly mentioned as GUNDLURU SADIQ), and my mother's name should be read as SHAIK GUNDLURU NASREEN JAHAN (earlier wrongly mentioned as GUNDLURU NASREEN JAHAN).

AJT - 1404

WANTED

తిరుపతి ప్రముఖ షాప్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ పురుషులు & స్త్రీలు కావలెను. జీతం 15,000/-. హిందీ మాట్లాడే వారికి ప్రాధాన్యత. సంప్ర: 97031 44467, 97031 44468

AJT -082606

WANTED

SHREE VINAYAKA AGENCIES, CHITTOOR-TIRUPATI- PILER. MARKETING SALES MAN & MIS SYSTEM OPERATOR, WANTED AGE- 20years to 25years COMPANYS- REALME & NOKIA, INFINIX, NOISE. Ph. No: 97047 07019,98852 11199.

AJT - 1804

LEASE (or) RENT

➾ 2.75 Acres Comm Land Suitable for School or College or Warehouse, Off NH 205, 15 Mits from Tirupati. Cont : 9445253860

AJG-267409

CHANGE OF NAME

I, KATU MOHAMMAD TAAYUB (Old Name), S/o K.M.GHANI, residing at D.No. 12-162, Basavanna Katta Street, New Pet, Palamaner Town, Post and Mandal, Chittoor District, AP-517408 hereby declare that I have changed my name as KATU MOHAMMAD TAYUB (New name) for all future purposes

AJT - 246434

CHANGE OF NAME

I, SYED KHADIR BASHA, S/o SYED THAJ BASHA, R/at D.No.25-440, Gandhi Nagar, Palamaner Mandal, Chittoor Dist – 517408, AP, India, declare that I have changed my name from SYED KHADEER BASHA to SYED KHADIR BASHA,(New Name). Henceforth, I shall be known as SYED KHADIR BASHA for all purposes.

AJT - 1823

CHANGE OF NAME

I, Shaik Mehatab, W/o Shaik Malangsha, residing at No- 5-119-1,Old Masidu Street, Piler,Annamayya DT,A.P. I was changed my name as Shaik Mehathaj Begam, henceforth I was known as Shaik Mehathaj Begam.

AJT - 1824

CHANGE OF NAME

I, B.Jayaraj S/o B.Late Obulesu R/o D.No:15-57, PV Nagar, M.R Palli, Tirupati Urban(M), Tirupati Dist., A.P. My Son's former Name B.Benny it was changed as BUCHIGALLA NITHISH RAJ. Henceforth it was known as BUCHIGALLA NITHISH RAJ (New Name).

AJT - 1825

అమ్మకానికి కలదు

రంగంపేట శ్రీ విద్యానికేతన్ కళాశాల ఎదురుగా, దక్షిణం వైపు వున్న 66 అంకణాల భూమి అమ్మకానికి అందుబాటులో వుంది. ఇది తిరుపతి, మదనపల్లె ప్రధాన రహదారి నుండి 15 అడుగుల దూరంలో వుంది. సంప్ర. : 80086 85569

AJT -246170

బంగారం కొనబడును


మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్కింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 257555

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఎస్సీ కమిషన్ సభ్యుడికి సన్మానం



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన శ్రీపతిబాబును తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్‌గౌడ్ సన్మానించారు. టీడీపీ ఎస్సీ సెల్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలు సమర్థవంతంగా శ్రీపతిబాబు బాధ్యతలు నిర్వహించారని ఆనంద్‌గౌడ్ కొనియాడారు. అనేక నియోజక వర్గాలకు పార్టీ సంస్థాగత పరిశీలకుడిగా సేవలందించారని చెప్పారు. సామాన్య కార్యకర్తకు కూడా టీడీపీలో గుర్తింపు లభిస్తుందనడానికి శ్రీపతి బాబును ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమించడమే నిదర్శనమని అభిప్రాయపడ్డారు. 22వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గుర్రం బాలయ్య పాల్గొన్నారు.

సీబీఎస్ నిర్వహణ గాడిలో పడేనా?

● సమస్యలతో సతమతమవుతున్న ప్రయాణికులు



ఖాళీగా ఉన్న బస్టాండు ఏటీఎం కుర్చీ

తిరుపతి(ఆర్టీసీ), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఆర్టీసీ సెంట్రల్ బస్టాండు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో ఈ బస్టాండుకు రోజుకు 1.25లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దాదాపు 3వేల బస్సులు ఇక్కడికి వస్తూపోతూ ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన బస్టాండులో పర్మినెంట్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. గతంలో ఉన్న అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ జూన్ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేశారు. తర్వాత మంగళం డిపో మేనేజర్‌గా ఉన్న భాస్కర్‌ను నియమించారు. ఆరోగ్య సమస్యలతో ఆయన సుదీర్ఘంగా సెలవు పెట్టేశారు. ఆ తర్వాత ఇతర డిపోల మేనేజర్లకు అదనపు బాధ్యతలు అప్పగించినా సమస్యలు తీరడం లేదు. ఈ మధ్య జరిగిన బదిలీల్లో కమర్షియల్ ఏటీఎం, బస్టాండు ఏటీఎంలు నిర్మల, భాస్కరలను తారుమారు చేసి నియమించారు. ఆమె కూడా బస్టాండు ఏటీఎంగా పనిచేయడానికి అయిష్టంగా ఉన్నట్లు సమాచారం. క్లిష్టమైన స్థానం కావడంతో ఆమె కూడా ఆ బాధ్యతలు స్వీకరించలేదు. ఇలా రోజులుగా ఆ కుర్చీ ఖాళీగా ఉండడంతో పర్యవేక్షణ కరువైంది. ఈ ప్రభావం బస్టాండు నిర్వహణపై పడటంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు. తరచూ బస్టాండులో ట్రాఫిక్ స్తంభిస్తోంది. బస్సులు సమయానికి అందుబాటులో ఉండడం లేదు. అవగాహన లేకపోవడంతో రద్దీని క్రమబద్ధకరించలేకపోతున్నారు. ప్రత్యేక రోజులు, సెలవుల్లో బస్సులను ఆపరేట్ చేయడంలో అవగాహన లోపం స్పష్టంగా కనబడుతోంది. దుకాణాల నిర్వాహకులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. సిబ్బందికి డ్యూటీ కేటాయింపు, పారిశుద్ధ్యం, భద్రత ఇలా సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా ప్రజారవాణాధికారి దృష్టి సారించాలని కోరుతున్నారు.

మనిషి ప్రకృతితో మమేకం కావాలి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సత్యనారాయణరాజు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భారతీయ విద్యాభవన్‌లో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారతీయ విద్యా భవన్ ప్రాంగణంలోని ఉసిరి, బిల్వ, పారిజాతం, జమ్మి, వేప, రావి, పొగడ తదితర చెట్లకు విద్యార్థుల చేత పసుపు కుంకుమలు రాసి పూజలు చేశారు. భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ నడింపల్లె సత్యనారాయణరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఆధ్యాత్మిక బీజాలను అంకురింపజేయాలని సత్సంకల్పంతో కార్తీక జ్ఞానామృతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పరిరక్షించాలని కోరారు. చెట్లను, జంతువులను, పక్షులను పూజించడం భారతీయ సంస్కృతి అని తెలిపారు. వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ నీలకంఠ శివాచార్య మాట్లాడుతూ కార్తీక మాసంలో చేసే పూజ, హోమం విశిష్ట ఫలితాలను ఇస్తుందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ పాల్గొన్నారు.

రచయితలు ప్రజల వైపు నిలబడాలి

● అందెశ్రీ సంస్మరణ సభలో వక్తల ఆకాంక్ష



అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న వక్తలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రచయితలు ప్రజల పక్షాన నిలబడాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. తిరుపతిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో అందెశ్రీ సంస్మరణ సభ శుక్రవారం నిర్వహించారు. అరసం రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు సాకం నాగరాజ, సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గురవయ్య పాల్గొని అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ అందెశ్రీ మాయమైపోతున్న మానవీయ విలువలను గుర్తు చేశారని కొనియాడారు. కార్మికుడిగా ఉంటూనే కళాకారుడిగా ఎదిగిన ప్రత్యేకత ఆయనకు దక్కిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తనవంతు పాత్రను పోషించారని అన్నారు. కవులు, కళాకారులు ప్రజల పక్షం వహించాలనే సందేశాన్ని అందెశ్రీ జీవితం తెలుగు సమాజానికి అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు రవి, పద్మనాభ రెడ్డి, ఉదయ్ కుమార్, రామచంద్రయ్య, నైస్ బాల పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపుతో విజయాలు తథ్యం

తిరుపతి(విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని, తద్వారా ఎంచుకున్న రంగంలో సునాయాసంగా విజయాలను అందుకోవచ్చని కౌటిల్య ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్, బిజినెస్ మేనేజ్‌మెంట్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటర్‌ప్రెన్యూర్ (విజయవంతమైన వ్యవస్థాపకుడు) అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా వచ్చిన ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్ వంటి బిజినెస్ స్థాపించాలనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు రిస్క్‌ని భరించే సామర్థ్యం, నవకల్పన, మార్కెట్‌కు అనుగుణంగా తమను మలచుకోవడం, చొరవతోపాటు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ జి.లత మాట్లాడుతూ విద్యార్థులను మహిళా వ్యవస్థాపకులుగా తయారు చేసేందుకు ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అకడమిక్ కన్సల్టెంట్ జె.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించండి



దుకాణదారులతో మాట్లాడుతున్న కమిషనర్ మౌర్య

తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం నగరంలోని గరుడ సర్కిల్, రుయా సర్కిల్, జూ పార్కురోడ్డు తదితర ప్రాంతాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, టిఫిన్ అంగళ్లను గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ మధు, డీఈ మధు, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య ఉన్నారు.

సీతమ్మ భూములను కాపాడుకోవాలి

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రంలో నిజాలు కావాలని జక్కాసుబ్బరాజు కోరారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 1926లో పంగులూరు సీతమ్మ 42 ఎకరాలు ఆర్యవైశ్య కమ్యూనిటీకి ఇచ్చిందన్నారు. దీని నిర్వహణ బాధ్యతను కొత్తవీధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్తకు ఇచ్చిందన్నారు. ఇప్పుడు కొంతమంది ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఆ స్థలాన్ని అమ్ముకోవాలని చూస్తున్నారని, అందరూ కలిసి అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సుబ్బరాజు, మురళి, లక్ష్మయ్య, నందకుమార్ పాల్గన్నారు.

మాజీ ఏవీఎస్‌వో మృతిపై సమగ్ర విచారణ జరపాలి

తిరుపతి(ఆటోనగర్), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతిపై ప్రభుత్వం సమగ్రవిచారణ జరిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సతీష్‌కుమార్ మృతి హత్యా, ఆత్మహత్యా అనేది ప్రజలకు తెలియాలని కోరారు. పరకామణి అవినీతి వ్యవహారాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అన్నదానం



తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : బాలల దినోత్సవం సందర్భంగా తిరుపతి ప్రసూతి ఆస్పత్రి వద్ద ఫ్రీడంఫర్ హంగర్ సంస్థ తరఫున చిన్నపిల్లలకు చాక్లెట్లు పంచి, అన్నదానం చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ హాజరై అన్నదానం చేశారు. హంగర్ సంస్థకు తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శశిధర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, దివి తేజా, రవిశంకర్ యాదవ్, విజయ్, పురుషోత్తం, వికాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు స్పందన



తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఏపీజీబీసీ చైర్మన్ సుగుణమ్మ నివాసంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు సమస్యలపై దాదాపు 83 మందికి పైగా అర్జీలు అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి(ఆటోనగర్), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతి టౌన్ డివిజన్ పరిధిలోని బాలాజీకాలనీ సెక్షన్‌లో విద్యుత్ తీగల మర్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ డివిజన్ ఈఈ సి.గంగాధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీ కాలనీ, కుమ్మరతోపు, ప్రకాశం రోడ్డు, ఇందిరానగర్ సమీప ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. తిరుమల నగర్, పి.డి.నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. బొమ్మల క్వార్టర్స్, తిరుమల నగర్, రామచంద్రనగర్, తుడ క్వార్టర్స్, మంగళం, ఎస్వీసీఈ కళాశాల ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వివరించారు.

గంగమ్మ ఆలయాభివృద్ధికి కృషి

● టీటీడీ చైర్మన్‌కు పాలకమండలి ధన్యవాదాలు



తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించిన చైర్మన్ బీఆర్ నాయుడికి గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్, పాలకమండలి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. పాలకమండలి నియామకమైన తర్వాత తొలిసారి మర్యాదపూర్వకంగా కలిశారు. గంగమ్మ ఆలయాభివృద్ధికి టీటీడీ సహకారం ఎప్పుడూ ఉంటుందని, భక్తులకు మంచి సదుపాయాలు కల్పిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. చైర్మన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఇటీవల నియమితులైన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్వీఎం శ్రీధర్‌లు కూడా టీటీడీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్పొరేషన్ డైరెక్టర్లకు సన్మానం



తోట వాసు, శ్రీధర్‌లను సత్కరిస్తున్న జేబీ శ్రీనివాస్

తిరుపతి, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్వీఎం శ్రీధర్‌లను టీడీపీ సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో వారిద్దరూ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో టీడీపీ నేతలు రాజేష్, రఘురాం, జగదీష్, కాలేశా ఉన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం : ఎస్పీ



సుబ్రహ్మణ్యం కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసుల సంక్షేమా నికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్థిక సాయం అందచేశారు. ఏఆర్ఎస్ఐగా పని చేసిన సుబ్రహ్మణ్యం కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు.

బీజేపీ విజయోత్సవాలు



తిరుపతి(ఉపాధ్యాయనగర్), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం తిరుపతిలో బీజేపీ శ్రేణులు విజయోత్సవం జరుపుకున్నాయి. రాఘవేంద్రనగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద టపాసులు కాలుస్తూ సందడి చేశారు. పార్టీ జెండాలు చేతబట్టి జయహో నినాదాలు చేస్తూ... మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందం పంచుకున్నారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే బీహార్ ప్రజలు బీజేపీని గెలిపించారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఇతర నాయకులు అజయ్‌కుమార్, గాలి పుష్పలత, గుండాల గోపినాథ్‌రెడ్డి, లోకప్రభాకర్ నాయుడు, దీపక్ యాదవ్, దస్తగిరిరెడ్డి, శ్రీధర్, సోము వేదవతి రాయల్, అనూష రామకృష్ణ పాల్గొన్నారు.





అవార్డు గెలుచుకున్న అమరరాజ బృందం సభ్యులు

13 గోల్డ్ అవార్డులు గెలుచుకున్న 'అమరరాజ'

రేణిగుంట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తైవాన్‌లోని తైపీ నగరంలో జరిగిన 50 వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ కన్వెన్షన్ ఐసిక్యూసిసి- 2025లో అమరరాజ తరఫున పాల్గొన్న 13 బృందాలు 13 గోల్డ్ అవార్డులు గెలుచుకున్నాయి. 14 దేశాలు నుంచి 884 బృందాలు పాల్గొన్నాయి. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అమరరాజ తరఫున 13 బృందాలు గోల్డ్ అవార్డును సాధించాయి. అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ (ఏఆర్ ఈఎంయాల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై అమరరాజ సాధించిన ఈ గౌరవం అమర రాజా పరిశ్రమలో తయారయ్యే పరికరాల నాణ్యతకు గుర్తింపు అని పేర్కొన్నారు. 13 బంగారు అవార్డులు గెలుచుకున్న బృందాలకు అమరరాజ చైర్మన్ గల్లా జయదేవ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.


సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 24 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం: రూ.4.13 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 62,129

తలనీలాలు సమర్పించినవారు: 21,026



◆ కూటమి పాలనలో

పంచాయతీ ఖజానా గలగల

✳ వైసీపీ హయాంలో భవనాలకు అవినీతి కొలతలు ✳ భారీగా తగ్గిన ఆస్తి పన్ను రాబడి

✳ కూటమి ప్రభుత్వంలో రీ వెరిఫికేషన్‌తో వెలుగులోకి ✳ గతేడాదితో పోలిస్తే పెరిగిన రూ.10 కోట్లు

● తిరుచానూరు సమీపంలో ఓ స్టార్ హోటల్ 35వేల చదరపు అడుగుల్లో ఉంది. రికార్డుల్లో మాత్రం 8వేల చదరపు అడుగులు మాత్రమే చూపించారు. రూ.4.23లక్షల పన్ను కట్టించుకున్నారు. కూటమి ప్రభుత్వ ఆదేశాలమేరకు పంచాయతీ అధికారులు ఇటీవల అదే హోటల్ భవన విస్తీర్ణాన్ని రీవెరిఫికేషన్‌చేస్తే 35వేల చదరపు అడుగుల్లో ఉన్నట్లు తేలింది. దీంతో రూ.9.71లక్షలు ప్రాపర్టీ ట్యాక్సు కట్టించారు. అంటే రూ.5 లక్షలకు పైగా పంచాయతీకి ఆదాయం వచ్చింది.

● ఏర్పేడు వద్ద ఓ ఇండస్ట్రీకి రూ.2.49 లక్షలు మాత్రమే ప్రాపర్టీ ట్యాక్సు కట్టించుకున్నారు. తీరా రీవెరికేషన్‌లో అదే పరిశ్రమ రూ.4.77 లక్షలు చెల్లించింది. ● గూడూరు వద్ద ఓ ప్రైవేటు పరిశ్రమ రూ.3.45 లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.1.02 లక్షలే కట్టించుకున్నారు.



వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీల పరిధిలోని భవనాల కొలతల్లో స్థానిక నేతలతో కలిసి కొందరు సిబ్బంది చేతివాటం చూపారు. దీనివల్ల పంచాయతీలకు ఆస్తి పన్ను రాబడి గణనీయంగా తగ్గింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆన్‌లైన్ ద్వారా ఆస్తిపన్ను చెల్లించే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. స్వర్ణపంచాయతీ పోర్టల్‌లో ఆస్తి పన్ను వివరాలను ఆయా పంచాయతీల్లో ఆన్‌లైన్ చేశారు. ఆస్తి పన్నుతోపాటు వివిధ పన్నులను వరికి వారే చెల్లించుకునే సదుపాయం కల్పించారు. దీనికి తోడు ఆయా గ్రామ పంచాయతీల్లోని వాణిజ్యభవనాల (ప్రైవేట్ హోటల్స్, ఇండస్ట్రీస్, ఆస్పత్రులు) కొలతలు రీవెరిఫికేషన్ చేశారు. దీంతో గత ప్రభుత్వ హయాంలో తక్కువ కొలతలు చూపారన్న విషయం వెలుగు చూసింది. తద్వారా దాదాపు రూ.10కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండి పడిన విషయం బయటకు వచ్చింది. ఇలా తొట్టంబేడు, తిరుపతి రూరల్, వరదయ్యపాలెం తదితర మండలాల్లో మొత్తం వాణిజ్య భవనాలు, ఇళ్ల కొలతలు రీవెరిఫికేషన్ చేయగా దాదాపు రూ.10కోట్ల మేరప్రస్తుతానికి అదనపు ఆదాయం చేకూరింది. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ అధికారులు స్థానిక వైసీపీ నేతల సిఫార్సులు, ఒత్తిళ్లకు తలొగ్గి సరిగా కొలతలు వేయకపోవడంతో పంచాయతీ ఆదాయానికి గండి కొట్టారు.

- తిరుపతి(కలెక్టరేట్), ఆంధ్రజ్యోతి

పెరిగిన ఆస్తి పన్ను రాబడి



పీఆర్ కమిషనరు కృష్ణతేజ, కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు జరిపిన రీ వెరిఫికేషన్‌తో రూ.పది కోట్ల మేర అదనపు ఆదాయం లభించింది. పంచాయతీల్లో అక్రమాలకు చెక్ పెడుతూ ఆస్తి పన్ను చెల్లించే విధానాన్ని ఆన్‌లైన్ చేశారు. యూపీఐ ద్వారా పన్నుచెల్లించవచ్చు. ప ంచాయతీ సిబ్బందికి ఎక్కడా నగదు రూపంలో పన్ను చెల్లించవద్దు.

- సుశీలాదేవి, డీపీవో



వేదవిద్యార్థులకు కొత్త వస్త్రాలు

తిరుమల, నవంబరు14(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి శుక్రవారం వస్త్రాలను పంపిణీ చేశారు. ఏడాదికోసారి వేద పాఠశాలలోని విద్యార్థులకు టీటీడీ వస్త్రాలను పంపిణీ చేయడం ఆనవాయితీ. 4 పంచెలు, ఒక దుప్పటి చొప్పున 380 మంది విద్యార్థులకు అందజేశారు. ఆలయ డిప్యూటీఈవో లోకనాథం, వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శివసుబ్రహ్మణ్య అవధాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఆనంద్‌సాయి





సుధీర్‌రెడ్డి - ఆనంద్‌సాయి, వాసుకీ

తిరుమల, నవంబరు14(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం టీటీడీ బోర్డు సభ్యుడు, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి, ఆయన సతీమణి వాసుకి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి 15వ పెళ్లి రోజు సందర్భంగా స్వామికి వస్త్రం సమర్పించి దర్శనం చేసుకున్నారు.

కొనసాగుతున్న 'నృత్య వాహిని'

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీలో మూడు రోజులుగా చేపట్టిన నృత్య వాహిని కార్యక్రమం కొనసాగుతూ ఉంది. థాయ్‌లాండ్‌కు చెందిన నృత్యకారులు అక్కడి స్థానిక సంప్రదాయ నృత్యంతో అలరించారు. గుజరాత్‌కు చెందిన కళాకారులు గర్బా నృత్యంతో ఆకట్టుకున్నారు. వీరితో పాటు పలు ప్రాంతాల ప్రతినిధులు వివిధ నృత్య రీతులను ప్రదర్శించారు. వీరిని నృత్య వాహిని నిర్వాహకులు సత్కరించారు. శనివారం ఈ కార్యక్రమం ముగియనుంది.





రింగురోడ్డులో బైక్, కారు ఢీ

● ఒకరికి గాయాలు



తిరుమల, నవంబరు14(ఆంధ్రజ్యోతి): తిరుమల రింగురోడ్డులో శుక్రవారం బైక్, కారు ఢీకొని ఒకరు గాయపడ్డారు. క్షేత్రపాలకుని ఎదురుగా ఏర్పాటు చేసిన కొత్త రోడ్డులో నుంచి రింగురోడ్డులోకి వస్తున్న బైక్, ఎదురుగా వచ్చిన ఇన్నోవా కారు ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్న తిరుపతికి చెందిన వంశీకృష్ణారెడ్డి ఎడమకాలుకి గాయమైంది. అంబులెన్స్‌లో అశ్విని ఆస్పత్రికి తరలించారు.

పదిలం పదిలం పసిహృదయం

● చిన్నారుల గుండె జబ్బులపై అవగాహన పెంచుకోవాలన్న స్విమ్స్ డైరెక్టర్

తిరుపతి(వైద్యం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): 'దేశంలో వెయ్యి మంది చిన్నారుల్లో 8 మందికి పుట్టుకతో గుండె జబ్బులు వచ్చే అవకాశాలున్నాయి. వీరిలో 90 శాతం మందికి అవసరాన్ని బట్టి 3 నుంచి 4 ఆపరేషన్లు చేయాల్సి వస్తోంది. అందుకని ప్రతి ఒక్కరూ చిన్నపిల్లల గుండె జబ్బులపై అవగాహన కలిగి ఉండాలి' అని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్విమ్స్‌లోని సిటి సర్జరీ విభాగం ఆధ్వర్యంలో పదిలం పసిహృదయం, చిన్నపిల్లల గుండె జబ్బులపై అవగాహన పేరిట స్విమ్స్‌లోని ఓపీడీ బ్లాక్‌లో పోస్టర్ల ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పురిటి బిడ్డలకు వచ్చే గుండె జబ్బులను దృష్టిలో పెట్టుకొని దానిపై ప్రతీ ఒక్కరికీ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు మా తల్లిదండ్రులు సుశీలమ్మ, శ్రీనాధరావు పేరిట శ్రీనాథ సహృదయ సాహితి సంస్థను స్థాపించి అందులో భాగంగా పదిలం పదిలం పసిహృదయం అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇందులో చిన్నారులకు గుండె జబ్బులు ఎందుకు వస్తాయి, దానిని ఎలా గుర్తించాలి, ఎలాంటి ఆపరేషన్లు చేస్తారు అనే విషయాలను స్పష్టంగా వివరించామన్నారు. పోస్టర్ల ద్వారా చిన్నపిల్లల గుండె జబ్బులపై అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు పోస్టర్ల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్వీఎస్ సత్యనారాయణ చేతుల మీదుగా పుస్తకాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీన్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ అపర్ణ బిట్లా, ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ రవిప్రభు, రుయా సూపరింటెండెంట్ రవిప్రభు, ఫిజియోథెరపీ, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ మాధవి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



పసిపిల్లల గుండె జబ్బులకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ ఆర్వీకుమార్ తదితరులు

15కేజీల గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్టు



నిందుతుడు, గంజాయిని చూపుతున్న పోలీసులు

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ తిమ్మయ్య, ఎస్ఐ హరిప్రసాద్ శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు గురువారం బీఎన్‌కండ్రిగలో ప్రధాన రహదారిలో ఉన్న ఏఎంసీ చెక్‌పోస్టు దగ్గర తనిఖీలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వ్యక్తి తిరుపతికి వెళ్లడానికి సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ నుంచి నుంచి ఆటోలో రాగా తనిఖీ చేశారు. అతడి నుంచి 15కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. తహసీల్దార్ శ్రీదేవి, వీఆర్ఓలు పంచనామా చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఐ సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాఖ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో శ్రీసిటీ ఎండీ



సత్యవేడు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): భారతదేశ ఆర్థికాభివృద్ధిలో జపాన్ సంస్థల పెట్టుబడులు విస్తరిస్తూ భారత్ -జపాన్ పారిశ్రామిక బంధం మరింత బలపడుతోందని ఇందులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో భారత్-జపాన్ భాగస్వామ్యం సెషన్‌లో రవీంద్ర సన్నారెడ్డి ప్యానెలిస్టుగా మాట్లాడారు. జపాన్ పెట్టుబడిదారుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. శ్రీసిటీ భారతదేశంలో రెండో అతి పెద్ద జపనీస్ ఇండస్ట్రీయల్ టౌన్‌షిప్‌గా ఎదిగిందన్నారు. 300 ఎకరాల్లో ఏర్పాటు చేసిన జపాన్ ఎన్‌క్లావ్‌లో 35కుపైగా కంపెనీలు పని చేస్తున్నాయని తెలిపారు.

ప్రత్యేక ఆకర్షణగా శ్రీసిటీ స్టాల్

సదస్సులో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రదర్శించే ఆకర్షణీయ డిజిటల్ ప్రదర్శనలు, త్రీడీ మోడళ్లతో పలువురి దృష్టిని ఆకర్షించింది. ఎఫ్ఎంసీజీ వస్తువులు, వివిధ ఎయిర్ కండిషనర్ బ్రాండ్లు, ఆటో మొబైల్ భాగాలు, వీల్‌చైర్లు, ఇసుజు వాహనాలతో సహా మేడ్, శ్రీసిటీ ఉత్పత్తుల ప్రదర్శన ప్రతినిధులను

శాస్త్రీయ ప్రతిభను గుర్తించడం అకాడమీ బాధ్యత

● భారత శాస్త్ర అకాడమీ సదస్సు ప్రారంభోత్సవంలో రాఘవన్ వరదరాజన్





మాట్లాడుతున్న రాఘవన్ వరదరాజన్ - ఐసర్‌లో విద్యార్థులకు నూతన ఆవిష్కరణలపై వివరిస్తున్న శాస్త్రవేత్త

ఏర్పేడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏర్పేడు సమీపంలోని జాతీయ విద్యా సంస్థ ఐసర్‌లో భారతశాస్త్ర అకాడమీ 91వ వార్షిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. మూడురోజుల పాటు జరిగే ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి 150మంది ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరయ్యారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రెసిడెంట్ రాఘవన్ వరదరాజన్ మాట్లాడుతూ.. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఒక చురుకైన సమగ్ర శాస్త్రీయ సంస్థగా ఎదిగి శాస్త్రీయ పరిశోధనల్లో నూతన ఆవిష్కరణలతో ముందంజలో ఉందన్నారు.శాస్త్రీయ ప్రతిభను గుర్తించడం అకాడమీ ప్రధాన బాధ్యత అన్నారు. ఈ ఏడాది జనవరి 1న కొత్త కౌన్సిల్ పదవీ బాధ్యతలు స్వీకరించిందని, అకాడమీ 91వ సంవత్సరంలోకి ప్రవేశించిందన్నారు.ప్రచురణ రంగంలో ఆకాడమీ 11జర్నల్స్‌లో మొత్తం 1,369 పరిశోధనా వ్యాసాలు ప్రచురించిందన్నారు.ఈ ఓపెన్‌యాక్సెస్ జర్నల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా 46లక్షలకు పైగా డౌన్‌లోడ్స్ రావడం మనకు పెరుగుతున్న గుర్తింపు చూపిస్తోందన్నారు. సమ్మర్ రీసెర్చ్ సీఈవో శివకుమార్ కల్యాణ్‌రామన్ కూడా పరిశోధనలపై ప్రసంగించారు.

బయో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు

ఐసర్‌లో ఏర్పాటు చేసిన బయోసైన్స్ ల్యాబ్‌ను గురువారం రాత్రి ఏఎన్ఆర్ఎఫ్ సీఈవో శివకుమార్ కల్యాణ రామన్ ప్రారంభించారు.కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఐసర్ డైరెక్టర్ శాంతను భట్టాచార్య, రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్‌సింగ్ క్లోహి తదితరులు పాల్గొన్నారు.



ఐసర్‌లో ఏర్పాటు చేసిన నీతికథలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

యువ శాస్త్రవేత్తలకు ఆహ్వానం

తిరుపతి ఐసర్‌లో జరుగుతున్న భారత శాస్త్ర అకాడమీసదస్సు యువ శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగకరంగా వుంది. దేశవ్యాప్తంగా వచ్చిన ప్రముఖ శాస్త్రవేత్తల నుంచి ఎన్నో విజ్ఞాన పరిజ్ఞానాలు యువ శాస్త్రవేత్తలు తెలుసుకోవడానికి వీలుగా వుంది.

- ఎస్వీ చలపతిరావు,
నేషనల్ సెంటర్ ఫర్‌ఎర్త్ సైన్స్ స్టడీస్, త్రివేండ్రం.

పరిశోధనల ఉపయోగంపై చర్చ

దేశంలో జరుగుతున్న పరిశోధనలు పబ్లిక్‌కు ఏ విధంగా ఉపయోగపడతాయో అనే అంశంపై పలువురు శాస్త్రవేత్తలు చర్చలు జరిపారు. ప్రధానంగా వ్యవసాయ రంగంలో మెలకువలపై చర్చలు జరిగాయి. కూరగాయలపంటలపై వస్తున్న వ్యాధులను అరికట్టేందుకు ఎలాంటి పరిశోధనలు చేస్తే బాగుంటుందనే ఎన్నో విషయాలను తెలుసుకున్నాం.

- డాక్టర్ నరసింహ,
వైరాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్,
డీన్ ఎస్వీయూ,తిరుపతి

సదరన్ డిస్కంలో పలువురికి పదోన్నతులు

తిరుపతి (ఆటోనగర్), నవంబరు14(ఆంధ్రజ్యోతి): ఏపీ సదరన్ డిస్కంలో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ ఆ సంస్థ సీఎండీ శివశంకర్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈఈ సోమశేఖర్‌రెడ్డికి ఎస్ఈగాను, డిప్యూటీ ఈఈ చంద్రానాయక్‌ను ఈఈగాను, అకౌంట్స్ ఆఫీసర్లుగా వున్న శ్రీధర్, నరేంద్రనాయుడును సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించారు. అలాగే ఏఈలుగా వున్న 25 మందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగాను, ఏఏవోలుగా వున్న ఏడుగురిని అకౌంట్స్ ఆఫీసర్లుగాను, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లుగా వున్న 19 మందిని ఏఏవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయండి

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితాల్లో నమోదై.. వారి కుటుంబంలోని వారి సంతాన ఓటరును అనుసంధానంచేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి జేసీ మౌర్య అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ2025పై విజయవాడ నుంచి చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి జిల్లా అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జేసీ మౌర్య, ఇతర అధికారులు హాజరయ్యారు. సంతాన ఓటరు అనుసంధానం ప్రక్రియపై సమీక్షించారు. బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య,అర్బన్ తహసీల్దారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



టీటీడీ చైర్మన్‌కు డీడీ అందజేస్తున్న భూషణ్

తిరుమల, నవంబరు14(ఆంధ్ర జ్యోతి): టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.కోటి విరాళంగా అందింది. విజయవాడకు చెందిన మోనిష్ వెంకట సత్యప్రకాష్ తరఫున భూషణ్ తిరుమలలో టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

'గ్రేటర్' విలీనానికి గాంధీపురం విముఖత

తిరుపతిరూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ తిరుపతిలో గాంధీపురం గ్రామపంచాయతీని విలీనం చేయొద్దంటూ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానం చేశారు. సర్పంచ్ ఎం.లక్ష్మీశివ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై విలీనం వద్దు..గ్రామపంచాయతీనే ముద్దు అంటూ నినాదాలు చేశారు. గ్రేటర్‌లో విలీనం చేయడం వల్ల పేదలపై పన్నుల భారం మరింతగా పెరుగుతుందని, సమస్యల కోసం కార్పొరేషన్ చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మఠంభూములకు విలువని నిర్ధారించి రిజిస్ట్రేషన్‌కి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు అభిప్రాయ తీర్మాన పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి లతాశ్రీకి అందజేశారు.

పెన్షనర్ల సంఘం అధ్యక్షుడి మృతి

పాకాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాకాల యూనిట్ అధ్యక్షుడు పిఆర్ మునస్వామి (79) శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఈయన మృతికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.జయరామనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆంజినేయులు, పాకాల యూనిట్ నేతలు కుప్పుస్వామినాయుడు, కె.రామ్మూర్తి, జి.రామయ్య, కెఎస్ తులసీరామన్, పెన్షనర్లు సంతాపం తెలిపారు.



మునస్వామి (ఫైల్ ఫొటో)

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న వాకాడు వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ మర్రి ప్రమీల, టీడీపీ నాయకులు

కోట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మర్రి ప్రమీల అన్నారు. మండల పరిధిలోని గూడలి సచివాలయంలో శుక్రవారం గూడలి, రాజుపాళెం, దక్షిణపాలెం, ప్రకాశం కాలనీలకు చెందిన రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో సుచేంద్రప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి, రైతు కార్యదర్శి లొక్కు రఘునాథరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు ఉదయ భాస్కర్‌రెడ్డి, ధనంజయ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

గూడూరు అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలోని ఒకటోవ ప్లాట్‌ఫామ్ రైల్వే పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని రైల్వే సిబ్బంది గుర్తించారు. రైల్వే జీఆర్ పోలీసుల వివరాల మేరకు... స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలోని ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్‌పై చెన్నై వైపు వెలుతున్న రైలులో నుంచి ఓ గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు రైలులో నుంచి జారిపడి మృతి చెందాడు. 50 ఏళ్ల వయస్సు కలిగి బులుగు రంగు చెక్స్‌రంగు కలిగిన చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్‌ఐ చెన్నకేశవ తెలిపారు.

సులభ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన

కోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోట పట్టణం, ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛ భారత్ నిధులతో మూడు సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించనున్నారు. ఇందుకోసం శుక్రవారం తహసీల్దారు జయజయరావు, టీడీపీ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, ఎంపీటీసీ షంషుద్దీన్ స్థల పరిశీలన చేశారు. తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఒకటి, ఆర్టీసీ సెంటర్‌లో 1, దాదారాయిగుంట సచివాలయం వద్ద మరో సులభ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు అధికారులు, టీడీపీ నాయకులు తెలిపారు.

అత్తారింటికి నిప్పుపెట్టిన అల్లుడి అరెస్టు

కోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భార్యపై కోపంతో అత్తారింటిపై పెట్రోలు పోసి తగలబెట్టిన అల్లుడిని పోలీసులు అరెస్టు చేశారు. చిల్లకూరు మండలం వలిపేడుకు చెందిన ఏడుకొండలుకు కోట మండలం కొత్తపాళెంకు చెందిన శిరీషాతో వివాహమైంది. ఏడాది నుంచి ఏడుకొండలు తన భార్య శిరీషను వేధిస్తుండటంతో ఆమె పుట్టినిల్లు అయిన కొత్తపాళెం గ్రామానికి వెళ్లిపోయింది. దీంతో ఏడుకొండలు కొత్తపాళెం గ్రామానికి వెళ్లి అత్తారింటిపై పెట్రోలు తగలబెట్టి పరారయ్యాడు. శుక్రవారం అతనిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పీఈటీ బాలాజీ

గూడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో మినర్వా పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ బాలాజీ అన్నారు. ఇటీవల నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో నిర్వహించిన స్కూల్‌గేమ్స్ క్రీడా పోటీల్లో షాట్‌పుట్‌లో కౌషిక్‌రెడ్డి ప్రథమస్థానం, ప్రవీణ్ కుమార్ తృతీయ స్థానం, హాకీలో గ్రీష్మిత ప్రథమ స్థానం, యోక్షిత ద్వితీయ స్థానం, బ్యూలానిర్విత తృతీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

విద్యార్థినులకు కళ్ల అద్దాల పంపిణీ

గూడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక డీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం రోటరీ వెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకంటి రామమోహన్‌రావు దాతృత్వంతో విద్యార్థినులకు కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామమోహన్‌రావు మాట్లాడుతూ మినీ గురుకులంలో చదివే పేద విద్యార్థినులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, రాఘవ రెడ్డి, వాసుగౌడ్, లక్ష్మీనారాయణ, కోదండరామయ్య, గిరిబాబు, సిద్దారెడ్డి, సనత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

చిల్లకూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా గురుకులంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన శ్రీనాథ్, చరణ్‌తేజకు రూ. 5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. చదువుల ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, సురేష్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, అంగన్వాడీల్లో తనిఖీలు

వాకాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లూరు సచివాలయం, అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో సాయిప్రసాద్ తనిఖీ చేశారు. సచివాలయంలో ప్రభుత్వ పథకాల జాబితాల ప్రదర్శన, రికార్డులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాని పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందు తోందా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈవోపీ ఆర్‌డీ సీహెచ్ సురేష్‌బాబు, అంగన్వాడీ కార్యకర్త భారతి పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

సూళ్లూరుపేట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనంతో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని మున్సిపాలిటీ కమిషనర్ కె.చిన్నయ్య అన్నారు. సూళ్లూరుపేట గ్రంథాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. తొలిరోజు బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు విద్యార్థుల చేత పుస్తకాలు, పత్రికలను చదివించారు. కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకుంటే జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో ప్రయోజకులు అయ్యేందుకు ఎంతో ఉపయోగకరమన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్, అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పీజీ కోర్సులపై అవగాహన

గూడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక డీఆర్‌డబ్ల్యు కళాశాలలో శుక్రవారం విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థినులకు పీజీ కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ హనుమంతు రావు మాట్లాడుతూ పీజీ కోర్సుల గురించి వివరించారు. ప్రధానంగా మెరైన్ బయాలజీ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కోర్సులో అర్హత సాధించిన 15 మంది మెరిట్ విద్యార్థులకు నెలకు రూ.10 వేలు వంతున రెండు సంవత్సరాల పాటు ఫెలోషిప్ అందించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో విజయ, హనుమా రెడ్డి, వెంకటరాయులు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు రూ.10వేల జరిమానా

వాకాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ కోట కోర్టులో న్యాయమూర్తి కుమారి మీనాక్షి సుందరి తీర్పు ఇచ్చారని ఎస్‌ఐ నాగబాబు తెలిపారు. మండలంలోని తూపిలిపాళెం వద్ద శుక్రవారం ఎస్‌ఐ నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారికి రూ.10వేల చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని ఎస్‌ఐ చెప్పారు.

విద్యాసామగ్రి పంపిణీ

పెళ్లకూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే విజయశ్రీ తన సొంత నిధులతో విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు స్వర్ణలత, ప్రభాదేవి, శ్రీనివాసులు, వీరశేఖర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



నాయుడుపేట రోడ్డులో మోడల్ స్కూల్ వద్ద, రైల్వేస్టేషన్ వద్ద మలుపు

ప్రమాదాలకు నిలయంగా మలుపులు

వెంకటగిరి టౌన్, నవంబరు 14 (నవంబరు): వెంకటగిరి పట్టణ సమీపంలోని రహదారులపై ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ప్రధానంగా వెంకటగిరి - నాయుడుపేట మార్గంలోని ఏపీటీఎఫ్ కాలనీ, రైల్వేస్టేషన్ సమీపంలో, పెద్ద శివాలయం, ఆనందపురం వద్ద మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మలుపుల్లో వద్ద ఎక్కడా సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. రైల్వేస్టేషన్ సమీపంలోని మోడల్ స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటే సమయంలో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే వెంకటగిరి నుంచి రాపూరు వెళ్లే మార్గంలో కాంపాళెం క్రాస్ వద్ద పెద్ద మలుపు ఉంది. ఇక్కడా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక వెంకటగిరి నుంచి నాయుడుపేట, గూడూరు వెళ్లే రోడ్లు అధ్వనంగా మారాయి. వెంకటగిరి మోడల్ స్కూల్ వద్ద పైపులైను తవ్వడంతో పెద్ద ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్: పాశిం

గూడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అందజేసే అర్జీలను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వారంలోగా పరిష్కారం తెలియజేసేలా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కువగా రెవెన్యూశాఖకు సబంధించి ప్రజలు సమస్యలను విన్నవించడం జరిగిందన్నారు. రెవెన్యూశాఖలో అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిట్టమూరు మండలం కోగిలి గ్రామంలో హరిజనవాడ శ్మశానానికి వెళ్లే రోడ్డును, గూడూరు నుంచి విందూరుకు వెళ్లే రోడ్డును, చవటపాళెం నుంచి దివిపాళెం వెళ్లేరోడ్డును అభివృద్ధి చేయాలని జనసేన నేత నాయకుడు తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

ప్రతి మండలంలో ప్రజాదర్బార్: విజయశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

పెళ్లకూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం ఒక్కో మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. ఇందులో భాంగా శుక్రవారం పెళ్లకూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నిర్వహించిన రీసర్వేతో రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. దీంతో భూసమస్యలు పెరిగాయని, వాటికి పరిష్కారం చూపుతామని రైతులకు భరోసా కల్పించారు. అదేవిధంగా తాగు, సాగునీరు, పక్కా గృహాలు, విద్య, వైద్యం రోడ్లు తదితర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ లైన్‌మ్యాన్, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కొరత ఉందంటూ నాయకులు ప్రసాద్ రెడ్డి, హరినాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జీలపాటూరు, చిల్లకూరు పంచాయతీలకు తాగునీరు స్వర్ణముఖినది నుంచి సరఫరా జరుగుతుందని, భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా మోటార్లు, పైపులైన్‌లు వరదకు కొట్టుకెళ్తున్నట్లు ఎమ్మెల్యేకు సర్పంచు కందమూడి శివకుమార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీలారాణి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్‌నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కేవీనాయుడు, నాయకులు పేరం రమేష్ నాయుడు, కందమూడి శివకుమార్, కలవకోలు మునీష్, కాటూరు గోపాల్‌రెడ్డి, మదన్‌మోహన్ నాయుడు, సిద్దులయ్య నాయుడు, నూతలపాటి ప్రసాద్‌నాయుడు, హరినాయుడు, చైతన్యకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై కిడ్నాప్ కేసు

వెంకటగిరి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బంగారుపేటకు చెందిన యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. పట్టణానికి ఓ యువతిని జగదీష్ తేజ అనే యువకుడు ఆగస్టు 26న తీసుకెళ్లి పోయాడు. యువతి మైనర్ కావడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్పట్లోనే పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల ఆ యువతి తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడకు వెళ్లి యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను కూడా వెంకటగిరికి తీసుకొచ్చి తహసీల్దార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించామని ఎస్‌ఐ తెలిపారు.

ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు హర్షణీయం

ఓజిలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం మంజూరు చేయడంపై టీడీపీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్‌కే ఖలీల్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన ఓజిలిలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన విధంగా నెలకు రూ.15వేల వంతున తొమ్మిది నెలల గౌరవ వేతనం రూ.1.35 లక్షలను మసీదు ఖాతాలో జమ చేయడాన్ని హర్షించారు.

ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించండి

నాయుడుపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌ఎస్‌ఆర్ కాలనీవద్ద 78వ నెంబరు రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీవాసుల ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆగస్టులో రైల్వే గేట్ మరమ్మతులకు గురైందని, అప్పటి నుంచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. స్థానికులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు రాకపోకలను రైల్వేగేట్ దాటి రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. ఎవరైనా మృతి చెందితే శవాన్ని అంత్యక్రియలకు తీసుకువెళ్లేందుకు అవస్థలు పడుతున్నామన్నారు. రైల్వే గేట్ మరమ్మతులు చేయడంతో పాటు అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో తణుకు చెందు, గోవిందు, శ్రీనివాస్, వెంకటేష్, మునస్వామి, శేఖర్, అశోక్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిత

దక్కిలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని తహసీల్దార్ శ్రీనివాసులు లన్నారు. స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందుతుందన్నారు. అంగన్వాడీల్లో పోషకాహారం పంపిణీతో పాటు బాలల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ, వ్యాచరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, జగదీష్ బాబు పాల్గొన్నారు.



విద్యార్థునులకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించండి

చిల్లకూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మన్నెగుంట గ్రామంలో నిర్మిస్తున్న జిందాల్ పరిశ్రమ కోసం భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ కోసం భుములిచ్చిన రైతులకు ప్రస్తుత ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే తమ గ్రామాన్ని ఏపీఐఐసీ పరిధి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, తహసీల్దారు శ్రీనివాసులు, సర్పంచు ఏడుకొండలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌కే యాచేంద్ర జయంతి



యాచేంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కుమార్ రాజా, సర్వజ్ఞ కుమార యాచేంద్ర

వెంకటగిరి, నవంబర్ 14(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి పెద్దరాజా, మాజీ ఎమ్మెల్యే వీవీవీ ఆర్‌కే యాచేంద్ర జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుమార్ రాజా సర్వజ్ఞకుమార యాచేంద్ర, వివిధ పార్టీలకు నాయకులు కైవల్యానది వంతెన వద్ద ఉన్న వీవీవీ ఆర్‌కే యాచేంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు.

డిప్యూటీ ఎంపీడీవోగా కోటనాగయ్య

దక్కిలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దక్కిలి డిప్యూటీ ఎంపీడీవోగా కోట నాగయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చీరాల నుంచి పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

పొదుపు సభ్యులకు కోళ్ల పంపిణీ

తడ, నవంబరు 14 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని 50 మంది పొదుపు సంఘాల సభ్యులకు బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ చేతుల మీదుగా కోళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎంపీపీ రఘురెడ్డి, ఎంపీడీవో శేఖర్‌నాయక్, ఏపీవో రాజారెడ్డి, టీడీపీ నేత సెల్వం పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

వాకాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు పశువైద్యులను సంప్ర దించాలని కోవూరు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని దుగరాజపట్నం పంచాయ తీలోని రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఎదకు రాని పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపి ణీ చేశారు. గొంతువాపు నివా రణ, గాలికుంటువ్యాధి టీకాలు వేశారు. అలాగే దూడలకు నట్టలనివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ వైద్యులు కృష్ణారావు, మంజుల, రాజేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

బాలాయపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకూ యూరియా అందజేస్తామని జయంపు సొసైటీ అధ్యక్షుడు సింగంశెట్టి భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం సొసైటీ కేంద్రం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ మురళీ మోహన్‌రెడ్డి, మాధవనాయుడు, శేషమ నాయుడు, వెంకటేశ్వర్లు, రఘునాథ్ రెడ్డి, మహేష్ నాయుడు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నాయుడుపేట టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెంచుబాబు హెచ్చరించారు. నాయుడుపేట సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గురువారం అర్ధరాత్రి నాయుడుపేట జాతీయ రహదారి కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో తిరుపతి నుంచి విజయవాడకు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామని డీఎస్పీ చెప్పారు. అలాగే మేనకూరు సెజ్, మాంబట్టు, శ్రీసిటీలకు సంబంధించి ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచి రవాణాశాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు సంబంధించి రికార్డులు ఉండాలన్నారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు పనిచేస్తున్నాయా లేదా తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నామన్నారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడిపితే వారితో పాటు యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేసి బస్సులను సీజ్ చేయనున్నట్లు డీఎస్పీ హెచ్చరించారు. డీఎస్పీ వెంట అర్బన్ సీఐ బాబి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చట్టాలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి

కోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోటలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో శుక్రవారం విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి బాల బాలికలకు ఉన్న హక్కులు, చట్టాల గురించి వివరించారు. సమావేశంలో న్యాయవాదులు అత్తికాయల మోహన్, దేవారెడ్డి బాబురెడ్డి, వార్డెన్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సంయుక్త

తడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సంయుక్త ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వేములు, మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ రాజమ్మ, న్యాయవాదులు ధర్మాప్రసాద్, లక్ష్మయ్య, నత్తం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అండగుండాల పాఠశాలలో ఉపాధ్యాయులు రఘురామయ్య, ఉస్మాన్, పల్లిపాళెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గౌరీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు.

మనిషి ప్రకృతితో మమేకం కావాలి

భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ సత్యనారాయణరాజు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణరాజు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భారతీయ విద్యాభవన్‌లో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారతీయ విద్యా భవన్ ప్రాంగణంలోని ఉసిరి, బిల్వ, పారిజాతం, జమ్మి, వేప, రావి, పొగడ తదితర చెట్లకు విద్యార్థుల చేత పసుపు కుంకుమలు రాసి పూజలు చేశారు. భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ నడింపల్లె సత్యనారాయణరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఆధ్యాత్మిక బీజాలను అంకురింపజేయాలని సత్సంకల్పంతో కార్తీక జ్ఞానామృతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పరిరక్షించాలని కోరారు. చెట్లను, జంతువులను, పక్షులను పూజించడం భారతీయ సంస్కృతి అని తెలిపారు. వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ నీలకంఠ శివాచార్య మాట్లాడుతూ కార్తీక మాసంలో చేసే పూజ, హోమం విశిష్ట ఫలితాలను ఇస్తుందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపుతో విజయాలు తథ్యం

తిరుపతి(విశ్వవిద్యాలయాలు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని, తద్వారా ఎంచుకున్న రంగంలో సునాయాసంగా విజయాలను అందుకోవచ్చని కౌటిల్య ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్, బిజినెస్ మేనేజ్‌మెంట్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటర్‌ప్రెన్యూర్ (విజయవంతమైన వ్యవస్థాపకుడు) అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా వచ్చిన ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్ వంటి బిజినెస్ స్థాపించాలనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు రిస్క్‌ని భరించే సామర్థ్యం, నవకల్పన, మార్కెట్‌కు అనుగుణంగా తమను మలచుకోవడం, చొరవతోపాటు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ జి.లత మాట్లాడుతూ విద్యార్థులను మహిళా వ్యవస్థాపకులుగా తయారు చేసేందుకు ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అకడమిక్ కన్సల్టెంట్ జె.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

ఘనంగా నెహ్రూ జయంతి



చిన్నారులకు స్వీట్లు పంచుతున్న దామోదర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాలన్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆంటోని, నవీన్, చరణ్, నాగరాజు, మహేష్, ప్రతాప్, జోసెఫ్, సారథి, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఎల్ఐసీ కాలనీలో గల సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. గత విద్యాసం వత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన వైష్ణవి, చక్రవర్ధన్‌ను, వారి తల్లిదండ్రులను హెచ్ఎం ఘనంగా సత్కరించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



తొట్టంబేడు గ్రంథాలయంలో నిర్వహిస్తున్న నెహ్రూ జయంతి

శ్రీకాళహస్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పుస్తకాలు ఉత్తమ నేస్తాలు అని ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదివి విజ్ఞానం పెంచుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి హరికృష్ణ, బాలికల హాస్టల్ వార్డెన్ జయసుధ, రీడర్స్ క్లబ్ సభ్యులు కృష్ణమనాయుడు, దుష్యంత్‌బాబు, ఆనందయ్య పాల్గొన్నారు.

వాణిజ్యపన్నుల కార్యాలయం ఏర్పాటు



వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రేణుకను సన్మానిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

శ్రీకాళహస్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో డివిజన్ వాణిజ్య పన్నుల కార్యాలయం ఏర్పాటైంది. ఈ సందర్భంగా తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వాణిజ్య పన్నులశాఖ శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక, డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, లక్ష్మీదేవికి అభినందనలు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కేవీ చౌదరి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘురామిరెడ్డి, జేవీ కృష్ణయ్య, హేమచంద్రారెడ్డి, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

సత్యవేడు, నవం బరు 14 (ఆంధ్రజ్యోతి): బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయాన్ని పురస్క రించుకుని సత్యవేడులో బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య, నాయకులు బండారు మోహన్ బాబు, డి.శ్రీకాంత్, నరేంద్రబాబు, భువనేష్, నాగభూషణం పాల్గొన్నారు.

పరకామణి కేసును నీరుగార్చేందుకు వైసీపీ కుట్రలు



రెడ్డివారి గురవారెడ్డి

శ్రీకాళహస్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుమల పరకామణి కేసును నీరుగార్చడానికి వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరకామణి డాలర్ల చోరీ కేసులో రవికుమార్ అనే వ్యక్తిపై మాజీ ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఆయన అనుమా నాస్పదంగా మృతి చెందారన్నారు. ఇలాంటి కేసులు నీరుగార్చడంలో వైసీపీకి వెన్నతోపెట్టిన విద్య అన్నారు. గతంలో పరిటాల రవి, వివేకానందరెడ్డి హత్యలు ఈ కోవలోకే వస్తాయన్నారు. అధికారులు పూర్తిగా విచారణ చేసి నిజాలను నిగ్గు తేల్చాలని కోరారు.

ఎమ్మెల్యే సుధీర్ దంపతులకు పండితుల ఆశీర్వాదం



సుధీర్‌రెడ్డి దంపతులతో టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళ హస్తి మండలం ఊరందూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, రిషితారెడ్డి వివాహ వార్షికోత్సవం జరిగింది. ముక్కంటి ఆలయ వేదపండితులు వారిని ఆశీర్వదించారు. పలువురు టీడీపీ నాయకులు వారిని సత్కరించారు. ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు కాసరం రమేష్ డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ



కేవీబీపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుపతికి చెందిన గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ ఆధ్వర్యంలో కళత్తూరు వరద బాధిత విద్యార్థులకు కేవీబీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో డీఈవో కేవీఎస్‌కుమార్ చేతుల మీదుగా నోటు పుస్తకాలు, ప్యాడ్‌లు, పెన్నులు, యూనిఫాం, ప్లేట్లు, గ్లాసులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు లక్ష్మీపతి, కుమార్, హెచ్ఎం సురేష్, సీపీ ఎం నాయకుడు జనార్ధన్, నాగరాజు, రాంకీ పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ స్టోర్ పరిశీలన



శ్రీకాళహస్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్‌ను, వంటశాలలో ఫలసరుకుల నాణ్యతను శుక్రవారం ధర్మకర్తల మండలి సభ్యులు వాకిచర్ల గుర్రప్పశెట్టి పరిశీలించారు. ఆయా విభాగాల ఇన్‌చార్జులు అయిన షణ్ముగం, నాగభషణంతో కలిసి పరిశీలించారు.

వేడుకగా ఊంజల్ సేవ

నారాయణవనం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నారాయణవనంలో కొలువైన కల్యాణ వెంకన్న ఆలయంలో పద్మావతి అమ్మవారి ఊంజల్ సేవను శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాసరాఘవ భట్టాచార్య, ఆలయాధికారి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

నారాయణవనం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నారాయణవనంలోని ప్రభుత్వ పాఠ శాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణవనంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయులు మనోహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



నారాయణవనం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ, గాంధీజీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా ఎంపీవో జనార్ధన్ రాజు, ఆర్ఐ పళణి, వీఆర్వో రూపేష్ హాజరై విద్యార్థులకు గ్రంథాలయం ప్రాముఖ్యతను వివరించారు. బాలల దినోత్సవం గురించి గ్రంథాలయాధికారి జీవన్ తెలియజేశారు.

నర్సు పోస్టులు భర్తీ చేయండి

రేణిగుంట నవంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలని ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ అధ్యక్షురాలు రాధమ్మ కోరారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పీహెచ్‌సీ డాక్టర్ చక్రపాణికి సమస్యను తెలియజేశారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

సీఎండీకి ఎమ్మెల్యే ఆదిమూలం వినతి



బుచ్చినాయుడుకండ్రిగ నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజక వర్గం లోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. శుక్రవారం తిరుపతిలోని ఆయన కార్యాలయంలో సీఎండీని కలిసి విన్నవించారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌లు పడిపోయాయన్నారు. వాటిని పునరుద్ధరించాలని కోరారు. బీఎన్‌కండ్రిగ మండలం లో గత నెల విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన సాంబచిన్నయ్య కుటంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మృతుడి భార్యకు ఉద్యోగం ఇప్పించాలని విన్నవించారు.

టెండర్లు పిలవండి

పిచ్చాటూరు: ముడియూరులో ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదిమూలం సీఎండీని కోరారు. సత్యవేడు మండలం చమర్తికండ్రిగలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎండీ హామీ ఇచ్చారు.

చెరువుల్లో మట్టిని దోచేస్తున్నారు

రేణిగుంట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట మండలంలోని చెరువుల్లో మట్టిని దోచేస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవట్లేదని పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కొత్త మంగళం చెరువులో మట్టిని, గాజులమండ్యం పంచాయతీ పరిధిలోని చెరువు, దేవదాయక శాఖ భూములు లీజులకు తీసుకొని ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రికి కొందరు ఇసుకను తరలిస్తున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోలేదన్నారు. మండలంలోని పంచాయతీలను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. కాగా పలుశాఖల అధికారులు, పలువురు ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర, ఏపీవో పిచ్చిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫీజు కట్టించుకోవాలని విద్యార్థుల ధర్నా

సత్యవేడు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పరీక్ష ఫీజు కట్టించుకోవాలని సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ శుక్రవారం గడువు విషయం తెలియక దాదాపు 70 మంది విద్యార్థులు ఫీజు చెల్లించలేకపోయారని పేర్కొన్నారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎస్ఐ రామస్వామి తమ సిబ్బందితో వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యపై అధ్యాపకులతో చర్చించారు. అనంతరం ఆర్‌జేడీకి ఫోన్‌లో సమస్యను వివరించారు. తర్వాత ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. ప్రిన్సిపాల్ స్పందిస్తూ 50శాతం హాజరు ఉంటేనే ఫీజు కట్టించుకుంటామని స్పష్టం చేశారు. 50 శాతం హాజరు ఉన్నవారి నుంచి ఫీజు కట్టించుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అరవింద్‌కు ఆమె సూచించారు. జీరో హాజరు ఉన్నవారి నుంచి ఫీజు కట్టించుకోలేమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకుడు అరుణాచలం, డిగ్రీ కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



ఇరుగుళం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సందడి



అంబూరులో పుస్తకాలు పంపిణీ చేస్తున్న నందకిశోర్‌రెడ్డి

సత్యవేడు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దివంగత నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రేణిగుంట: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తారకరామానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంతబాయ్, మిషన్ కో-ఆర్డినేటర్ కృష్ణ మంజరి, డీసీపీవో శివశంకర్ పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: మండల వ్యాప్తంగా శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. అంబూరు ప్రాథమిక పాఠశాలలో సింగిల్ విండో చైర్మన్ నందకిశోర్‌రెడ్డి విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లు తదితర విద్యాసామగ్రిని అందించారు. హెచ్ఎం పురుషోత్తం, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు: మండలంలోని పల్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ప్రగతి ఆర్గనైజేషన్, ఎస్‌వీఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల మైదానంలో నవంబర్ 14 ఆకారంలో చాచాజీకి నివాళులు అర్పించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ కోవర్కర్ మునిరత్నం, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి బేబీరాణి

శ్రీకాళహస్తి, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): నేటి బాలలే రేపటి పౌరులు అని శ్రీకాళహస్తి న్యాయస్థాన సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి అన్నారు. పట్టణంలోని బాబుఅగ్రహారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. బాలల చట్టలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇక ఎంజీఎం పాఠశాలలోనూ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ ఎండీ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



రైతులకు యూరియా కార్డులను పంపిణీ చేస్తున్న శంకర్‌రెడ్డి

కేవీబీపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు టీడీపీ సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వ హించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మునస్వామియాదవ్, ప్రకాష్‌నాయుడు, బీజేపీ మండలాధ్యక్షుడు బాబు యాదవ్, మాజీ అధ్యక్షుడు మునిశేఖర్, గోవర్ధన్‌యాదవ్, మధుయాదవ్, లోకేష్ నాయుడు, సర్పంచ్ సురేష్, దొరబాబు, అఖిల్, సాధు, వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

చాచా నెహ్రూకు నివాళి

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లివెట్టు, వేణుగోపాలపురం, బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలల్లో, శ్రీనివాసతేజ, అక్షర, ఎస్‌వీఆర్ ప్రైవేటు పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బాలల దినోత్సవం జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూల మాలమాల వేసి అంజలి ఘటించారు. ఎంఈవో మునిసుబ్రమణ్యం, హెచ్ఎం రమణయ్య, వాణి, ప్రతాప్, సుధాకర్, సురేష్‌నాయుడు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సత్యవేడు సీడీపీవో దేవకుమారి తెలిపారు. మండలంలోని కల్లివెట్టు అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచోవో -బేటీ పడావో పైన కిశోర బాలికలకు శుక్రవారం అవగాహన కల్పించారు.

శ్మశానానికి దారి ఏర్పాటు

పిచ్చాటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని గజ సింగరాజపురం ఆది ఆంధ్రవాడ శ్మశానవాటికకు శుక్రవారం రెవెన్యూ అధికారులు దారి ఏర్పాటు చేశారు. అరుంధతివాడ వాసులు అంతిమయాత్రల సమయంలో పొలంలో గట్లపై అవస్థలు పడేవారు. దీనిపై పలుమార్లు స్థానిక నాయకులతో పాటు ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. స్పందించిన తహసీల్దార్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వీఆర్వో కృష్ణ, సర్వేయర్ దగ్గరుండి ఎక్స్‌క వేటర్ సాయంతో దారి ఏర్పాటు చేశారు.

స్త్రీశక్తికి రూ.400 కోట్ల విడుదల అభినందనీయం

ఏర్పేడు, నవంబరు14(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ స్త్రీశక్తి పథకానికి ప్రభుత్వం రూ.400 కోట్లు విడుదల చేయడం అభినందనీయమని ఆర్టీసీ బహుజన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ముస్లింల పక్షపాతి చంద్రబాబు

శ్రీకాళహస్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ముస్లింల పక్షపాతి అని టీడీపీ మైనార్టీ కార్యనిర్వాహకకార్యదర్శి షాకీరాలీ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలకు రూ.90కోట్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు.

యూరియా పంపిణీ

వరదయ్యపాళెం: కడూరు సచివాలయంలో రైతులకు సింగిల్ విండో చైర్మన్ నందకిశోర్‌రెడ్డి యూరియా పంపిణీ చేశారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌వో పెంచలయ్య

పుత్తూరు అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా డి.వెంకట నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి పెంచలయ్య, డీఈ లోకేష్, ఇతర సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిఖిల్‌కు ఎమ్మెల్యే నివాళులు

పుత్తూరు అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిఖిల్ మృతదేహానికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నివాళులు అర్పించారు. శుక్రవారం పుత్తూరు మండలం టీఆర్ కండ్రిగ ఏఏడబ్ల్యూలోని మృతుడి ఇంటి వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, సింగిల్ విండో చైర్మన్ కరుణాయాదవ్ తదితరులు ఉన్నారు.

పుత్తూరు వార్తలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పుత్తూరు, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ, రూరల్ ఏఈలు జయసాయి, భాస్కర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

పుత్తూరు: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని ఎంఈఓ బాలసుబ్రమణ్యం తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ఆయన మాట్లా డారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాల యాధికారి మీనా కుమారి పాల్గొన్నారు.

పాఠశాలల్లో బాలల దినోత్సవం





పరమేశ్వరం మంగళం ఉన్నత పాఠశాలలో బహుమతులు అందుకున్న విద్యార్థులు, రామసముద్రంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్న విజయ్‌బాబు

పుత్తూరు, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని సీనియర్ న్యాయవాది మురుగారెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్‌లో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. హెచ్ఎం శశికళ పాల్గొన్నారు. ● పరమేశ్వరమంగళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌డీటీ ట్రస్టు హెచ్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మధురం బహుమతులను అందించారు. హెచ్ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వడమాలపేట: టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు రామసముద్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అంద జేశారు.

టీడీపీలో చేరిన అమాస రాజారెడ్డి అనుచరులు



టీడీపీలో చేరిన అమాస రాజారెడ్డితో ఎమ్మెల్యే భానుప్రకాష్

వడమాలపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వైసీపీ సీనియర్ నాయకులు అమాస రాజారెడ్డి, బాలినాయుడు కండ్రిగ మాజీ సర్పంచ్ అమాస పరందామిరెడ్డి సుమారు వందిమంది అనుచరులతో నగరి ఎమ్మెల్యే గాలి. భానుప్రకాష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్‌వీఆర్ కండ్రిగకు చెందిన అమాస రాజారెడ్డి 68వ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఎస్‌వీఆర్ కండ్రిగకు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, నగరి నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడం, తండ్రి పేరు నిలబెడుతూ రాజకీయంగా ఎదుగుతున్న గాలి భానుప్రకాష్ చేపడుతున్న అభివృద్ధిని చూసి టీడీపీలో చేరినట్లు అమాస రాజారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అవిలాల. రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ధనంజయులు నాయుడు, దాముయాదవ్, సురేష్ నాయుడు, శివ, దేవ, మునిరెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, దుర్వాసులు, హేమావతి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED

Wanted experienced Physics Teacher for 9th & 10th Class. Timings 6 a.m. to 8 a.m. Salary 9000/-. Cont. : Mangalam, Trupati. Cell : 9398081895

AJT - 082607

MISSING

Missing ID Card HDFC Bank Sree Credit Associate M Venugopal Reddy S/o Prabhakar Reddy ID Card No. 240218046000246 ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు తెలపగలరు 97055 20009, ప్రభాకర్ – 93935 05333.

AJT - 1822

CHANGE OF NAME

I, GUNDLURU MUHAMMED SAYEED HUSSAIN, S/o SHAIK GUNDLURU SADIQ, residing at Door No: 6-237, Devalam Street, Madanapalle Town & Mandal, Annamayya District, Andhra Pradesh, have changed my name to SHAIK GUNDLURU MOHAMMED SAYEED HUSSAIN. Henceforth, for all purposes, my father's name should be read as SHAIK GUNDLURU SADIQ (earlier wrongly mentioned as GUNDLURU SADIQ), and my mother's name should be read as SHAIK GUNDLURU NASREEN JAHAN (earlier wrongly mentioned as GUNDLURU NASREEN JAHAN).

AJT - 1404

WANTED

తిరుపతి ప్రముఖ షాప్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ పురుషులు & స్త్రీలు కావలెను. జీతం 15,000/-. హిందీ మాట్లాడే వారికి ప్రాధాన్యత. సంప్ర: 97031 44467, 97031 44468

AJT -082606

WANTED

SHREE VINAYAKA AGENCIES, CHITTOOR-TIRUPATI- PILER. MARKETING SALES MAN & MIS SYSTEM OPERATOR, WANTED AGE- 20years to 25years COMPANYS- REALME & NOKIA, INFINIX, NOISE. Ph. No: 97047 07019,98852 11199.

AJT - 1804

LEASE (or) RENT

⇒ 2.75 Acres Comm Land Suitable for School or College or Warehouse, Off NH 205, 15 Mits from Tirupati. Cont : **9445253860**

AJG-267409

CHANGE OF NAME

I, KATU MOHAMMAD TAAYUB (Old Name), S/o K.M.GHANI, residing at D.No. 12-162, Basavanna Katta Street, New Pet, Palamaner Town, Post and Mandal, Chittoor District, AP-517408 hereby declare that I have changed my name as KATU MOHAMMAD TAYUB (New name) for all future purposes

AJT - 246434

CHANGE OF NAME

I, SYED KHADIR BASHA, S/o SYED THAJ BASHA, R/at D.No.25-440, Gandhi Nagar, Palamaner Mandal, Chittoor Dist – 517408, AP, India, declare that I have changed my name from SYED KHADEER BASHA to SYED KHADIR BASHA,(New Name). Henceforth, I shall be known as SYED KHADIR BASHA for all purposes.

AJT - 1823

CHANGE OF NAME

I, Shaik Mehatab, W/o Shaik Malangsha, residing at No- 5-119-1,Old Masidu Street, Piler,Annamayya DT,A.P. I was changed my name as Shaik Mehathaj Begam, henceforth I was known as Shaik Mehathaj Begam.

AJT - 1824

CHANGE OF NAME

I, B.Jayaraj S/o B.Late Obulesu R/o D.No:15-57, PV Nagar, M.R Palli, Tirupati Urban(M), Tirupati Dist., A.P. My Son's former Name B.Benny it was changed as BUCHIGALLA NITHISH RAJ. Henceforth it was known as BUCHIGALLA NITHISH RAJ (New Name).

AJT - 1825

అమ్మకంనకు కలదు

రంగంపేట శ్రీ విద్యానికేతన్ కళాశాల ఎదురుగా, దక్షిణం వైపు వున్న 66 అంకణాల భూమి అమ్మకానికి అందుబాటులో వుంది. ఇది తిరుపతి, మదనపల్లె ప్రధాన రహదారి నుండి 15 అడుగుల దూరంలో వుంది. సంప్ర. : 80086 85569

AJT -246170

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిజిస్టర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:**7382114647.**

AJA- 257555

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, టట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి